శ్రీ వెంకటేశ్వర - ఆంధ్ర - మద్రాస్
1960 ఎస్. ఎస్. ఎల్. సి.
లిఫ్‌కో
తెలుగు నోట్సు
పద్య, గద్య, వ్యాకరణ, అనువాద, వ్యాస రచనలకు నోట్సు, నమూనా ప్రశ్నా పత్రము, ఇతర ప్రశ్నలు, వానికి జవాబులతోను, పరిపూర్ణమైన నోట్సు, ధర రు. 3/-
LIFCO, Madras-17; M. Damodaram Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Railway Stalls.

Regd. No. M 5745
సంపుటం 46 సంచిక 206

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రా కాఫీ
నిత్యము త్రాగండి
మీకు ఉత్సాహము నిచ్చే కమ్మని కాఫీ
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ
H. O. 2వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

ఆదివారం 25-10-1959 THE ANDHRA PATRIKA (WEEKLY EDITION)-MADRAS 8 పుటలు 13 నయాపైసలు

చైనాతో భారతదేశం రాజకీయసంబంధాలు తెంచుకొనే అవకాశం

చైనా ఫిరంగి కాల్పులకు 17 మంది భారత గస్తీ పోలీసుల బలి; ముగ్గురికి గాయాలు

లడక్ ప్రాంతంలో ఘోర దురంతం: ఢిల్లీ నిరసన: పెకింగ్‌కు మీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 23: భారతదేశ సరిహద్దుకు 40 మైళ్ల ఈవల వున్న దక్షిణ లడఖ్‌లోని చాంగ్ చెన్మా లోయలో భారతీయ పోలీసు గస్తీజట్లపై, సర్వవిధాలా బలాఢ్యతకల చైనా సాయుధదళాలు అక్టోబర్ 21 వ తేదిన కాల్పులు జరిపిన ఫలితంగా 17 మంది పోలీసులు దుర్మరణం పాలైనారు; మరి ముగ్గురికి బలమైన గాయాలు తగిలినవి. కొంతమంది భారత పోలీసులను చైనావారు బందీలుగా పట్టుకొని వెళ్లారు.

చైనాకు భారతప్రభుత్వం నేటి సాయంకాలం తీవ్ర నిరసన తెల్పినది. చైనా సాయుధదళాలు అత్యధిక సంఖ్యలో, ఆయుధాలతో భారతదేశ సరిహద్దునకు వచ్చి దురాక్రమణ జరిపిన తీరునుగురించి నేటి సాయంకాలం మంత్రివర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ వివరించారు.

చెన్మా దుర్ఘటనతో చైనా-భారత్ ల సంబంధాలను మెరుగుపరిచే ఆశలు అడియాసలైనవని యిక్కడి అధికారవర్గాలు వ్యాఖ్యానించగా భారత [illegible] నుంచి చైనా దౌత్యాధికారి [illegible] భారత రక్షణ [illegible] శ్రీ వి. కె. కృష్ణమేనన్ [illegible] లో హెచ్చ [illegible] కోసమనులో గస్తీ పనికి క్రింద [illegible] బల్సిన ఇద్దరు భారతీయ కాల్పులల్ల తిరిగి రాకపోయే పనికి వారిని [illegible] కాబట్టి ఒక భారతీయ గస్తీ జట్టు అక్టోబరు 21 తేదిన వెళ్ళింది. అంతట వారిపై ఆకస్మాత్తుగా కొండలపైనుంచి చైనా దళాలు పరంపరగా కాల్పులు జరిపినవి. అంతట భారతీయ గస్తీ బృందం ఆత్మరక్షణార్థం ఎదురు కాల్పులు జరిపినది. అయితే చైనీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందువల్లను, గ్రనేడ్‌లు మొదలైన ప్రయోగించినందువల్లను వారిదే పైచేయి అయినది.

(4 వ పేజీ చూడుడు)

'చైనా చేసిన పని ఘోరం; విచారకరం'

లడక్‌లో జరిగిన దురాక్రమణ: కమ్యూనిస్టు నాయకుడు డాంగే విమర్శ

బొంబాయి, అక్టోబరు 23: లడక్ ప్రాంతంలోని చాంగ్ చెన్మాలోయలో బుధవారం జరిగిన సంఘటన "శోచనీయమైనది, దిగ్భ్రాంతి కలిగించేది" అని లోక్‌సభలోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు చెప్పారు.

"చైనా-భారతదేశాల మధ్యనున్న శాంతిపూరితమైన సంబంధాల పునరుద్ధరణకు ఈలాంటి సంఘటనలు ప్రతిబంధకం" అని కూడ ఆయన అన్నారు.

చైనా సరిహద్దులో 40 మైళ్ళు ఈవల భారత భూభాగంలో దక్షిణ లడఖ్‌లోని చాంగ్ చెన్మా లోయలో క్రిందటి బుధవారం చైనా సైనికులు భారత పోలీసు గస్తీదళంలో 16 మందిని హతమార్చారు. మరిముగ్గురు భారత పోలీసు ఉద్యోగులకు తీవ్రమైన గాయాలు తగిలినవి.

ఈ సంఘటన గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీ డాంగే ఇలా ప్రకటించారు: "ఈ వార్త శోచనీయంగా ఉన్నది. దిగ్భ్రమ కలిగిస్తున్నది. ఈ లాంటి ప్రవర్తన (చైనా విషయంలో) స్నేహసంబంధాల పునరుద్ధరణానికి ప్రతిబంధకం. భారతీయుల పక్షాన భారతీయులు తప్పక నిరసించగలరు. ఈలాంటి చర్యలు జరపడంలో చైనా ప్రభుత్వం ఉద్దేశం ఏమిటని ప్రశ్నిస్తారు.

ఇకముందు ఈలాంటి సంఘటనలు జరుగకుండా నిరోధించడానికి పండిత నెహ్రూ ఏలాంటి చర్యలు జరిపినా యావద్భారతి దేశము ఆయనను బలపరచుతుంది."

టిబెట్టుపై సమితి తీర్మానం

చైనా ప్రకటన

హాంకాంగ్, అక్టోబరు 23: టిబెట్‌పై జాతీయరాజ్య సమితి చేసిన తీర్మానం 'అభాండం'గా ఉందనీ, టిబెట్ అంశం అక్రమంగా చైనాలో జరిగినదర్శ్యాయనిరుద్ధంగా జరిగినదనీ చైనా నేడు ప్రకటించింది.

చైనా ఆంతరంగిక వ్యవహారాలలో మూర్ఖంగా సమితి జోక్యం చేసుకోటానికి అమెరికా కొనసాగిస్తున్న దుష్టకార్యంలో ఇది మరొకటని చైనా ప్రకటించినట్లు పెకింగ్‌లో నవచైనా వార్తాసంస్థ తెల్లడించింది.

యలమంచిలి వద్ద బాణాసంచ ప్రేలుడు

ఒకరి మృతి: నలుగురికి గాయాలు

యలమంచిలి, అక్టోబరు 22: యలమంచిలికి 2మైళ్ళ దూరంలోని కొక్కిరాపల్లి గ్రామంలో అయిదుగురు గత రాత్రి బాణాసంచా సిసింద్రీలు కడుతుండగా నిప్పు అంటుకున్నది. పేలుడు ప్రమాదంలో గొర్లె నాగరాజుకూ, శరపాక ఆదిలక్ష్మికి కాగా గాయాలు తగిలినవి. మిగతా ముగ్గురూ కూడా గాయపడ్డారు. వీళ్ళందరినీ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగానే గొర్లె నాగరాజు మరణించాడు. రెండవ వ్యక్తి చెయ్యి తీసేశారు. పరిస్థితి ప్రమాదంగా వుంది. యలమంచిలి ఆసుపత్రిలో మిగతా ముగ్గురూ చికిత్స పొందుతున్నారు.

భాయీ సాబ్

"ధరచౌకగా వుందని దగా నరుకు అనుకు తేరు! అసలు సంగతేమిటంటే ఇది ఆస్పత్రి స్టోర్ నుంచి అందింది."

యలమంచిలి, అక్టోబరు 22: ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజుల క్రిందట దాసరి సూర్యకాలమ్మకు రెండు తలలూ, మూడు చేతులూ, రెండు కాళ్లు గల బిడ్డ పుట్టాడు. పుట్టిన వెంటనే మరణించాడు. తల్లి కులాసాగా ఉన్నది.

నాగార్జున సాగర్ వద్ద నదిలో లారీబోల్తా: 5 గురి మృతి

ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, అక్టోబరు 24: నాగార్జునసాగర్ ఎడమ కాలువ తెవ్వ మంగళవారం ఉదయం హెచ్చారు లారీ ఒకటి నదీ గర్భంలో పడినందున అయిదుగురు మరణించినట్లు ముగ్గురు గాయపడినట్లు ఇవాళ ఇక్కడికి చేరిన వర్తమానం ద్వారా తెలిసింది.

గులకరాలు తోలుతూవున్న ఈలారీ ఎడమకాలువ వంతెన దగ్గర పిట్టగోడకు తగిలి నదిలోపడింది. అప్పటికప్పుడు ఇద్దరు చనిపోయారు. అరుగురిని ఆస్పత్రిలో చేర్చగా అందులో ముగ్గురు గాయాల ఫలితముగా మరణించారు. మిగిలిన ముగ్గురిస్థితిహూడా ప్రమాదకరంగానే వుంది.

లడక్ లోకి రాతకానికి ఢిల్లీ ఆగ్రహం

ప్రజాభిప్రాయానికి ప్రభుత్వం తలఒగ్గి తీవ్ర చర్య తీసుకోక తప్పదని రాజధాని వర్గాల భావం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: లడక్ ప్రాంతంలో కమ్యూనిస్టు చైనా సైన్యం సాగించిన హత్యాకాండను గురించి ఢిల్లీ రాజకీయవర్గాలలో ఉద్రేకం, ఆగ్రహం, ఆందోళన కానవచ్చాయి.

భారత ప్రభుత్వంవారుకూడా ఈ విషయంలో చాలా తీవ్రంగా వ్యవహరించదలుచుకున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు పెకింగ్‌కు పంపిన నిరసనపత్రానికి సంతృప్తికరమైన సమాధానం అక్కడినుంచిరానిపక్షంలో, రాజకీయస్థాయిని తీవ్రమైన చర్యలు అవలంబించడం సంభవం కాగలదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

చైనా పంపించగల ప్రత్యుత్తరం అసంతృప్తికరంగా వుంటే పక్షంలో, దేశంలో ప్రజల పత్రికలు, ఆగ్రహావేశాలను పట్టించుకొని. భారతప్రభుత్వం కమ్యూనిస్టు చైనాతో రాజకీయ సంబంధాలను త్రెంచుకోవచ్చునని కూడా కొంతమంది అంటున్నారు.

ఈ మధ్యను చైనా, రిపబ్లిక్ జపాన్ వాళ్లకు పెకింగ్‌కు వచ్చిన ఆసియా నాయకులతో, ముఖ్యంగా ఇండోనీషియా, నేపాల్ మంత్రులు భారత దేశంతో తనకుగల తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకోగలనని కబుర్లు చెబుతూ వచ్చింది. అయితే ఇప్పుడు జరిగిన ఈ దారుణ సంఘటనకు, చైనా చెప్పిన మాటలకు పూర్తి వ్యత్యాసాన్ని రాజధానిలోని రాజకీయవర్గాలు గుర్తిస్తున్నాయి. అంతేకాదు, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్, చైనా కమ్యూనిస్టు నాయకుల శాంతిభావాలను గురించి చేసిన ప్రకటనను కించిస్తున్నాయి.

ఈ మధ్య చైనా సైన్యాలు భారత ఈశాన్య ప్రాంతంలో కొన్ని కొన్ని చోట్ల భారత దేశపు గస్తీదళాలను చెదిరిస్తూ వచ్చాయి కాని ఇప్పుడు లడక్‌లో పడిగట్టినటువంటి దుర్మార్గానికి పడిగట్టలేదని కూడా అభిజ్ఞవర్గాలకు తెలుసు. ఇప్పుడీ సంఘటన జరిగిన తర్వాత భారత ప్రభుత్వం ఇకనైతే మాత్రం సహించి వూరుకోవలసే పరిస్థితి దాటిపోయిందని కూడా వారు అంటున్నారు.

ఈ సంఘటనలను గురించి పూర్తి వివరాలను బహిరంగమైనప్పుడు భారత ప్రజలు పోల్చి ఎంతగా విచారిల్లుతుందోనని కూడా రాజధాని లోని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. చైనా విషయంలో ఇక ముందు ఎంత మాత్రం మెత్తగా వ్యవహరించేందుకు ఎంత మాత్రం వీలవదని, శ్రీ నెహ్రూ ప్రభుత్వంపై ప్రజల పత్రికలు పెరిగిపోగలదని కూడా వారు నమ్ముతున్నారు.

శ్రీలంక ఆందోళన

కొలంబో, అక్టోబరు 24: దక్షిణ లడఖ్ లో 17మంది భారత గస్తీ పోలీసులను చైనా సైనికులు వధించినట్లుగా వెలువడిన వార్తలపట్ల శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధి నేడు ఆందోళన వ్యక్తపరిచారు.

న్యూఢిల్లీ, పెకింగ్ లలోని తమ రాయబారుల నుంచి సమగ్ర నివేదికల కోసం నిరీక్షిస్తున్నామని కూడా ఆయన చెప్పారు.

భారత-చైనా సరిహద్దు సమస్యల పరిష్కారం ఆశాజనకంగా వున్న సమయంలో సంఘర్షణలు జరగడం శ్రీలంక ప్రభుత్వానికి మేక్కొలి ఆందోళన కలిగించినట్లు ఆయన పేర్కొన్నారు కూడా.

తప్పు కప్పిపుచ్చుకొనేందుకు చైనా ఏతండ వాదం

భారత పోలీసుల వధ ఆత్మరక్షణ కోసమట

హాంగ్ కాంగ్, అక్టోబరు 24: ఈ వారాంతంలో చైనా భూభాగంపైనే భారత దళాల కాల్పులు జరిపిన కారణంగా చైనా సరిహద్దు గస్తీదళాలవారు ఆత్మరక్షణార్థం ఎదురు కాల్పులు జరిపినట్లు నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

ఈ సంఘర్షణపై చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం నేడు తీవ్ర నిరసన తెలిపింది. సంఘర్షణపై చైనాకథనాన్ని వివరిస్తు నవచైనా వార్తా సంస్థ పై విషయాన్ని వెల్లడించింది. చైనా విదేశాంగశాఖ పెకింగ్‌లోని భారతి రాయబారిని పిలిపించి తీవ్ర నిరసనను అందజేసినట్లు తెలియజేసింది. ఇంకా యిలా ప్రకటించింది:

"గత మంగళవారంనాడు ముగ్గురు భారతి చైనికులు పైరుతి టిబెట్‌లో కొంగ్ కొ కనుమకు దక్షిణంగా వున్న

(4 వ పేజీ చూడుడు)

భారతి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఇటీవల టోకియోలోని అసకుస జాతీయ యంలో జపాన్ ప్రాచీన సంగీత వాద్యప్రదర్శనాన్ని తిలకించినప్పటి చిత్రం. ఆయన ఎడమప్రక్క భారతరాయబారి శ్రీ సి.పి. ఎన్. సింగ్ కలరు.

భరత ఖండంపై మధ్య ఆసియానుంచి పెద్ద పెట్టున దండయాత్ర ప్రమాదం

జనరల్ ఆయూబ్ హెచ్చరిక: భారత పాకిస్తాన్‌లు సమైక్యంగా ఉండాలని విజ్ఞప్తి

కరాచీ, అక్టోబరు 24: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ నిన్న ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అయిదుసంవత్సరాలలో, కేవలం అయిదుసంవత్సరాలలోనే భారత ఉపఖండంమీద పెద్ద దండయాత్ర సంభవం కాగలదని తాను భావిస్తున్నట్టుగా చెప్పాడు.

"సోవియట్ రష్యా పులుకుబడి అఫ్ఘనిస్తాన్‌లో పెరగడం, కేవలం అఫ్ఘనిస్తాన్‌కు మాత్రమే కాక, భారత ఉపఖండం మొత్తానికి ప్రమాదం తెచ్చిపెట్టగలదు" అని కూడా అన్నాడు. అఫ్ఘనిస్తాన్‌లో విరివిగా రహదార్ల నిర్మాణం జరిగితగ్గ కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నదని ఉదాహరిస్తూ, వినిపిల్ల మధ్య ఆసియానుంచి పెద్ద సైన్యాలు సరాసరిని భారతి ఉపఖండంలోకి కదిలి రావడం సులభం కాగలదని, మిలిటరి ఆఫీసరుగా తనకుగల అనుభవంతో చెప్పగలనని కూడా అన్నాడు.

రహదార్లు, విమానాశ్రయాలు నిర్మిస్తున్న దేవ్వరనే ప్రశ్నకు జనరల్ అయూబ్ నవ్వుతూ ఇలా చెప్పాడు:

"అఫ్ఘనిస్తాన్‌లో రష్యావారు, అమెరికా వారు కూడా రహదార్లను, విమానాశ్రయాలను, నిర్మిస్తున్న మాట నిజం."

ప్రశ్న: అయితే పలుకుబడిలో పైచేయి రష్యనులదా, అమెరికనులదా?

సమాధానం: ఆ సంగతి నిజంగా నాకు తెలియదు.

టిబెట్‌లోని పరిణామాల దృష్ట్యా కూడా, మధ్య ఆసియానుంచి రానున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి భారతి పాకిస్తాన్‌లు సమైక్యతతో వుండడం అవసరమని కూడా జనరల్ అయూబ్ ఖాన్ వివరించాడు.

"తన ఉపఖండంలో భారత దేశానికి అగ్రభాగం. అలాంటి దానిమీద దెబ్బ తీయాలంటే అప్రమత్తంగా పాకిస్తాన్ వుంది. కనక ఈ ఉపఖండంలో శాంతికి రక్షణకు కూడా, తాము పరస్పరం ఎదుర్కొనే

(4 వ పేజీ చూడుడు)

జపాన్ ప్రధాని హత్యకు కుట్ర

ముద్దాయికి జీవితఖైదు

టోక్యో, అక్టోబరు 23: ప్రధాన మంత్రి శ్రీ కొబుసుకే కిషీని హత్యచేయడానికి కుట్రపన్నినట్లు అంగీకరించిన ఒక యువకుడు పిస్టల్ అమరించాలనే యత్నంలో పోలీసును చంపినందుకు నేరానికి నేడు వానికి జీవిత ఖైదు విధించారు.

నెల్లూరు పాలకసంఘం ఉపాధ్యక్షుని ఎన్నిక

నెల్లూరు, అక్టోబరు 24: శ్రీ మహబూబ్ ఖాన్ సాహెబ్ నేడు నెల్లూరు పురపాలక సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు. పాలకసంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు. 42 మంది సభ్యులలో 30 మంది హాజరైనారు. శ్రీ మహబూబ్ ఖాన్ సాహెబ్‌కు 19 ఓట్లు. ఆయనతో పోటీ చేసిన శ్రీ నెల్లూరు సుబ్బారాయుడుకు 9 ఓట్లు వచ్చినవి.

శ్రీ మహబూబ్ ఖాన్ సాహెబ్ పార్టీ మెంటు సభ్యుడు శ్రీ మీర్ ఉస్మాన్ అలీఖాన్ తండ్రి. 34 సంవత్సరాలుగా పాలకసంఘం సభ్యులుగా ఉన్నారు. (స్వ. వి.)

శ్రీసూర్యఆయుర్వేదనిలయం వారి
దుజహాది | దుజధ్వని | యోగదత్త
మేహమచ్చలు | మేహపొడలు | మేహవ్రాణములు
ప్రారంభస్థితి 32 బిళ్లలు రు 4 | ముదిరినస్థితి 32 బిళ్లలు రు 8 | పుండ్లుపడినస్థితి 30 బిళ్లలు రు 15
హెడ్డాఫీసు - పిఠాపురం
శాఖ త్రిభ్రాంచీలు: ఒంగోలు, రాజోలు, పాలూరు, పార్వతీపురం, నెల్లూరు.

ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు.
ఆలమూరు పోస్టు తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజెన్సీలు కలవు.
హైదరాబాదు బ్రాంచి: [illegible]
కేంద్రబాబాదు బ్రాంచి: 7-2-118 హిమాయత్‌నగరం బాత్ పోలీసుస్టేషనుఎదుట.

★ మన్నికకు ★ అందానికి ★ ఎన్నతగినవి

SAMSONS DRESSES

మద్రాసుకు సోల్ ఏజెంట్లు:

మూర్తి & శర్మ

త్యాగరాయనగర్, మద్రాసు.

1959 లో భారత నౌకాదళమునకు ఆర్టిఫైజర్ - అప్రెంటిసెస్ రిక్రూట్ చేసికొనుట.

భారత నౌకాదళమునకు, ఇంజనుయూనీ ఆర్టిఫైజర్, షిప్ రైట్ ఆర్టిఫైజర్స్, యెలెక్ట్రికల్ ఆర్టిఫైజర్స్, యేర్ క్రాఫ్ట్ ఆర్టిఫైజర్స్ అప్రెంటిసెస్ కావలసియున్నారు. ఎంచుకొనబడిన అభ్యర్థులు, భారత నౌకాదళమునకు చెందిన తీర కార్యాలయములలో 4 యేండ్ల కాలము శిక్షణ పొందవలసియుండును: INS 'శివాజీ'లో 18 నెలల కాలము ప్రాథమిక శిక్షణ పూర్తి అయిన తరువాత అభ్యర్థులు ఆయా శాఖలకు ఆర్టిఫైజర్స్ అప్రెంటిసెస్ గా నియమింపబడుదురు.

ఇంగ్లీషు, లెఖలు, జనరల్ సైన్సు వీనిలో ఇండియాలోని వివిధ ప్రాంతములలో 1959 నవంబరు 8 వ తేదీ నుండి డిసెంబరు 19 వ తేదీ మధ్య, వోటీ పరీక్షలు జరుపబడును.

పయోవరిమితి: ఛట్టబద్రులు, 1942 ఆగస్టు 8 వ తేదీ, 1945 ఫిబ్రవరి 8 వ తేదీ మధ్య జన్మించియుండవలెను.

శరీర పరిమాణములు: ఈ క్రింది విధమైన పరిమాణాలకు దరిదాపుగా నుండవలెను. ఎత్తు 5 అడుగులు; పాదా భాతి 29 అంగుళములు, బరువు 94 పౌనులు. కంటిఅద్దాలు లేకుండానే పాదా చూపు కలిగియుండవలెను. అభ్యర్థులు, ప్రపంచములో యే మూలగాని పనిచేయగల సామర్థ్యము కలిగియుండవలెను.

విద్యార్హతలు: సైన్సు, లెఖలు విధిగా తీసికొని, మెట్రికులేషన్ లేక దానికి సమానమైన పరీక్షలుగాని, అంతకు పైచదివిన పరీక్షలలోగాని అభ్యర్థులు ఉత్తీర్ణులై యుండవలెను. మెట్రిక్యులేషన్‌లో సైన్సు సబ్జక్టు తీసికొనని అభ్యర్థులు, మెట్రిక్యులేషన్ స్థాయికి సైన్సు సబ్జక్టులో ప్రజ్ఞ సంపాదించియున్నచో, వారి దరఖాస్తులుకూడా ఆలోచించబడును.

తలిదండ్రుల అనుమతి: వోటీ పరీక్షకు హాజరైనటకుముందు ప్రతి అభ్యర్థియు, విధిగా తమ తల్లిదండ్రుల అనుమతిపత్రము వ్రాతమూలకముగా దాఖలు చేయవలెను.

ఎంచుకొనుట: వోటీ పరీక్షలో నెగ్గిన అభ్యర్థులు, ఆఖరు యెన్నికకు ముందు, వైద్య పరీక్షకు, ఇన్‌టర్వ్యూకు INS శివాజీ, లానావ్లా, బొంబాయి, కమాండింగ్ ఆఫీసరు ముందు హాజరు కావలసియుండును.

జీతము, అలవెన్సులు: శిక్షణకాలములో అప్రెంటిసులు జీతము: అలవెన్సులు యీ క్రింది ప్రకారము పొందగలరు:-

మొదటి యేడాది:	రు. 62	రెండవ యేడాది:	రు. 67
మూడవ యేడాది:	రు. 72	నాలుగవ యేడాది:	రు. 77

వీనికి తోడుగా, ఆర్టిఫైజర్ అప్రెంటిసులు, ఉచితంగా రేషనులు, వస్త్రములు, నివాసము, వైద్యవసతి పొందెదరు.

విజయవంతముగా శిక్షణ పూర్తిఅయిన తరువాత, ఆర్టిఫైజర్సు జీతము, అలవెన్సులు రెండు కలిసి, వారి పర్వీసు కాలము, ఉత్తీర్ణులై నిర్ణీత పరీక్షలు, పొందిన సర్టిఫికెట్లు వీనినను సరించి, రు. 106-50 మొదలు రు. 288-00 మధ్య వుండగలదు.

ఉద్యోగములో నుండవలసిన కాలము: తీర శిక్షణ పూర్తిఅయిన తరువాత, అప్రెంటిసెస్ భారత నౌకాదళములో 10 యేండ్ల కాలము పనిచేయగలమని ఒక బాండు వ్రాసి యివ్వవలెను. మరియు అవసరమైన యెడల, ఇండియన్ ఫ్లీట్ రిజర్వులో 10 యేండ్ల కాలము పని చేసెదననియు కూడా వ్రాసి యివ్వవలసియుండును. ఈరిజర్వుకు మార్చుటకు, అందులో వుంచుకొనుటకు గరిష్టవయోపరిమితి వరుసక్రమముగా 42 యేండ్లు, 47 యేండ్లు.

పరీక్ష కాలము, తేదీ: పరీక్షలు, వివిధ ప్రాంతములలో, వివిధ తేదీలలో, యీ నోటీసు ప్రకటింపబడిన తేదీ లగాయతు సుమారు ఆరు వారములలోగా జరుపబడును. కాబట్టి అభ్యర్థులు, యీ క్రింద తెలిపిన రిక్రూటింగు ఆఫీసులో తమకు మిక్కిలి దగ్గరగానుండు ఆఫీసునుండి, పరీక్షల తేదీలు, వేళలు, స్థలమున్ను, యితర వివరములున్ను తెలిసికొనగోరడమైనది.

అజ్మీర్	కలకత్తా	కొల్హాపూరు	రోటక్
అంబాల	కటక్	కోటా	సతారా
ఆలోర్	ధర్మసాల	లాన్స్‌డౌన్	సికిందరాబాద్
అమృతసర్	ఢిల్లీ	లక్నో	షిల్లాంగ్
ఔరంగాబాద్	ఎర్నాకులం	మద్రాసు	సిల్‌చార్
బెంగుళూరు	ఫిరోజ్‌పూర్	మీరట్	శ్రీనగర్
బరేల్లీ	గ్వాలియర్	ముజఫర్‌పూర్	తిరుచినాపల్లి
బెల్గాం	జబల్‌పూరు	నాగపూరు	వారిణాళి
బటోటి	జమ్మూ	పూనా	విశాఖపట్నం
భర్వాంపూరు.	జాల్‌పైగురి	పాట్నా	సిమ్లా
బిలాస్‌పూరు	జోధ్‌పూరు	రాజకోట	జార్జిట్
బొంబాయి	జాలంధర్	రాంచి	ఇండోర్
		రీవా	

సూచన: 1. దరఖాస్తులను వేవల్ హెడ్ క్వార్టర్సుకుగాని, లేక కమాండింగ్ ఆఫీసర్, INS 'శివాజీ'కి గాని పంపవలెను. అభ్యర్థులకు సమీపములో నుండే రిక్రూటింగు ఆఫీసునుండియే వివరములు తెలిసికొనవలెను.

2. పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అనుమతింపబడుదురు.

DA-194 (14)

పాలపొడి - అమ్మకము

స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, వారిచే ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపబడిన అమెరికన్ స్కిమ్‌డ్ పాలపొడిని ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రాంతంలోగల డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలద్వారా విక్రయమునకు విడుదలచేయబడనున్నదని యీ ప్రకటనద్వారా ప్రజలందరకు తెలుపుకరపడ్డమైనది. పదరు సొసైటీల అడ్రసులు యీ క్రింద ప్రచురింపబడినవి. ఈ పొడిని క్రమముగా వినియోగముచేయువారికి పౌను 1 టిన్ 0-62 నయా పైసల వంతున విక్రయింపబడును. దీనికి స్థానికపన్నులు చేర్చబడియుండలేదు. ఈపొడి మనిషి 1 టిన్ 2 పౌనులకు మించి యివ్వబడదు.

ఈ పాలపొడి పంపకము విషయమై, యెట్టి లోపములేనివున్న, వెంటనే ఆ విషయము ఆయా కో-ఆపరేటివ్ సొసైటీల అధికారులకుగాని, లేక మరియు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులకుగాని ఫిర్యాదుచేయవలెను.

వరుస నెం.	మార్కెటింగ్ సొసైటీ పేరు	అడ్రసు
1.	ది శ్రీకాకుళం డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి లిమిటెడ్	శ్రీకాకుళం
2.	ది విశాఖపట్నం డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	విజయనగరం
3.	ది తూర్పుగోదావరి డిస్ట్రిక్టు కో - ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	కాకినాడ
4.	ది పశ్చిమగోదావరి డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్	ఏలూరు
5.	ది కృష్ణ డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	విజయవాడ
6.	ది గుంటూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	గుంటూరు
7.	ది నెల్లూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	నెల్లూరు
8.	ది చిత్తూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	చిత్తూరు
9.	ది కడప డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	కడప
10.	ది అనంతపూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్	అనంతపూరు

జిల్లాలోని చిల్లర వర్తకుల విషయమై వివరములు కావలసినవారు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీలను సంప్రదించ గోరడమైనది.

బిజినెస్ మేనేజరు,

ది ఆంధ్రా కో-ఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషన్ లిమిటెడ్,

హైదరాబాద్.

ఏజంట్లు కావలెను

వివిధరకములైన అద్దములకు, కనిష్ఠ సదితి పై ఆర్డరు సంపాదించుటకు అనుభవగలైన ట్రావెలింగు ప్రతినిధులు కావలెను. అభ్యర్థి తనకుగల అనుభవముతో 15 నల్లపైలీలు స్టాంపు జతపరుచ్చూ, కే. సదరాజన్ & కంపెనీ. 255, వాల్ టాక్సు రోడ్, మద్రాసు-3 వారికి దరఖాస్తు చేయగోరడమైనది. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ

అటవీశాఖ - అప్పరుగోదావరి డివిజను

కలప వేలం నోటీసు

రాజమహేంద్రవరము గవర్నమెంటు కలపడిపోలో మహుమారు 20,000 ఘ॥ అ॥ల లేకు, మరుజాతి పగ్గరా కలప, లాటులవారిగా ది 27-10-59 తేదీ ఉదయం 11 గంటలకు, అప్పరుగోదావరిజిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే బహిరంగముగా వేలము చేయబడును.

పాడదలచినవారు పాటకు పూర్వమే ప్రతి లాటుకు రు. 500-00 చొ॥ ధరావత్తు చెల్లింపవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, సర్కారు డిపో రేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

(సం) ఎ. కె. మాథూర్,

జిల్లా ఫారెస్టు ఆఫీసరు.

అప్పరుగోదావరిజిల్లా.

ఉత్తమ జ్యోతిష గ్రంథములు

మహాన్నలచే వ్రాసినదానికి తెలుగు: భృగుసంహిత జాతకభాగం రు. 2-50 భృగురాజకాండ రు. 5. అరచేతిలో అదృష్టం 50 న. పై.

శ్రీ సూర్యనారాయణ జ్యోతిషసిలయం.

యానాం, తూర్పుగోదావరిజిల్లా

క్రిమ్‌టన్

బనియనులకు,—

క్రిమ్‌టన్ నిటింగ్ వర్క్స్,

కాకినాడ,

(ఆంధ్రప్రదేశ్)

పంచాయితీ సమితులు

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పరచిన 1959 సె 35 రు అక్టు రూల్సు యీకింది అడ్రసుకు వ్రాసిన పొందగలరు. పోస్టుఖర్చులు సహా 1-75 3 బుక్కులకు రు 4-50 మని ఆర్డరు పంపవలెను.

ఆంధ్ర లా జర్నలు ఆఫీసు, నెల్లూరు.

లారీలు అమ్మకము

ఒక చెవర్లెట్, ఒక ఫార్డు, 5 టన్నుల లారీలు, 1942 మాడల్, చక్కగా పని చేయుస్థితిలో నున్నవి విక్రయింపబడును. వివరములకు: గారేజీ ప్రైవేట్ లిమిటెడ్. నెం. 1, స్ప్రింగ్ హేవన్ రోడ్, మద్రాసు-1. రు. 5500 అంతకు సమీపపు ఆఫర్లు ఆలోచింపబడును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ కార్పొరేషన్‌లో రిజిస్టరు అయియున్న కంట్రాక్టర్లనుండి, యీ క్రింది పనికి, సీలు వేసిన టెండర్లను, 10-11-59 తేదీ మ॥ 12 గంటలలోగా ఆఫీసుకు చేరునట్లు పంపగోరడమైనది. టెండర్లు అదేదినము మ॥ 8-30 గంటలకు తెరువబడును.

నెం.	పని పేరు, స్థలము	పని విలువ	ధరావత్తు
1.	విజయవాడ డిపో యెలెక్ట్రిఫికేషన్ పని	రు. 49910	రు. 998

రిజిస్టరు కాని టెండరర్లు తమ టెండర్లుదాఖలుచేస్తూ, పని అప్పగించుటకు ముందుగా సాల్వెంట్ సీ, ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు చెల్లించిన సర్టిఫికేట్లు వగైరాలు దాఖలుచేస్తూ, తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనవలెను.

టెండరు స్పెసిఫికేషన్ ఫారములు, ప్లాను కావలసినవారు రు. 5 (అయిదు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ముషీరాబాద్, హైదరాబాద్ వారినుండి, ఆఫీసు పనిదినములలో, పనిగంటలలో పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగరాదు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు 9-11-59 తేదీ సాయంకాలము 8 గం. వరకు రాజమండ్రిలో గల ఫీల్డ్ బ్యాంక్సు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే వారి కార్యాలయములో తీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని పేరు	అగ్రిమెంటు ఫారము	టెండరు డిపాజిట్
1.	గౌతమీ గోదావరి ఎడమగట్టుబలపరచుట మైలు 6/0 నుండి 12/0 వరకు	రా. 2	రూ. 2,750
2.	గౌతమీ గోదావరి కుడి గట్టు బలపరచుట 24/0 నుండి 27/0 వరకు	రా. 2	రూ. 2,680
3.	వశిష్ఠా గోదావరి కుడి గట్టు బలపరచుట మైలు 18/0 నుండి 24/0 వరకు	రా. 2	రూ. 4,000
4.	గౌతమీ గోదావరి కుడిగట్టు బలపరచుట మైలు 9/0 నుండి 12/0 వరకు	రా. 2	రూ. 2,500

పని 6 మాసముల కాలపరిమితిలో పూర్తిచేయవలయును. టెండరు షెడ్యూలు 2-11-59 నుండి 7-11-59 వరకు ఫారము 1 కి రు. 10-20 చొ॥న అమ్మబడును.

పదరు పనులకు టెండరు ఫారములు, ప్లానులు వగైరా ఎగ్జిక్యూటివ్ యింజనీరు కార్యాలయములో పైన ఉదహరించిన పైకము చెల్లించి పొందవచ్చును.

ఫీల్డ్ బ్యాంకు డివిజను, రాజమండ్రి.

(సం) వి. ప్రసాదరావు,

ఎగ్జిక్యూటివ్ యింజనీరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 23/CN/59

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) ఎగ్మూరు, మద్రాసు-8, వారు యీ క్రింది పనులకు వారి కెమరుగా తెలుపబడిన తేదీలవరకు, వేరువేరుగా సీలువేసిన టెండర్లను దాఖలుచేయగోరుతున్నారు.

	తెట్టు-ఉలవపాడు స్టేషనులమధ్య గల క్రాసింగులకు, పాయింట్లకు ఇనుక, మొరము, కంకర, 1½ అంగుళం గుండ్రని రాతికంకర సప్లయి చేయుట	10½" × 9½" ల పరిమాణముగల మైల్డు స్టీలు కాంటెడ్ బేరింగ్ ప్లేట్లు తయారుచేసి, సప్లయిచేయుట (10½" వెడల్పుగల రోల్డ్ స్టీలు బారులు, ఉన్నంత పొడవులలో రైల్వే వారే ఉచితంగా సప్లయి చేయుదురు.)	
1.	పని విలువ సుమారు	రు. 1,06,000	రు. 40,000
2.	ధరావత్తు సొమ్ము	రు. 2,650	రు. 1000
3.	పని పూర్తిచేయవలసిన కాలం	మూడు నెలలు	నాలుగు నెలలు
4.	టెండరు ఫారముల విలువ	రు. 10	రు. 10
5.	టెండరు ఫారములు జారీచేసే ఆఖరు తేదీ	28-11-59 తేదీ మ॥ 12 గంటలు	9-11-59 తేదీ మ॥ 12 గంటలు
6.	ధరావత్తు చెల్లించవలసిన ఆఖరు తేదీ	28-11-59 తేదీ మ॥ 12 గంటలు	9-11-59 తేదీ మ॥ 12 గంటలు
7.	టెండర్లు అంగీకరించుటకు ఆఖరు తేదీ	26-11-59 తేదీ మ॥ 1 గంట	12-11-59 తేదీ మ॥ 1 గంట
8.	టెండర్లు తెరచు కాలము తేదీ	26-11-59 తేదీ మ॥ 3 గంటలు	12-11-59 తేదీ మ॥ 3 గంటలు

పైన తెలిపిన విధముగా దరావత్తు సొమ్ము ముందుగా చీఫ్ క్యాషియరు, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి పైన వివరించిన, తేదీకాలములోగా—6 వ అయిటము గమనించగోరడమైనది - చెల్లించిపొందిన రశీదును టెండరుకు తప్పక జతపర్చవలెను.

కావలసిన యితర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు, ఒక్కొక్క పనికి రు. 10/- వంతున చీఫ్ క్యాషియరు దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి గాని, దక్షిణ రైల్వేమీద యే స్టేషన్ మాస్టరుకుగాని, పైన 5 వ అయిటములో తెలిపిన తేదీలలోగా చెల్లించిపొందిన రశీదును దాఖలు పరుస్తూ, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, (కన్‌స్ట్రక్షన్) ఎగ్మూరు, మద్రాసు 8 వారి నుండి పొందవచ్చును.

ఎగ్మూరు-మద్రాసు-8.
21—10—59.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు.
(కన్‌స్ట్రక్షన్)

క్రీడారంగం

ఉత్తరప్రదేశ్‌పై బీహార్ గెలుపు

జాతీయ ఫుట్‌బాల్ పోటీలు: బిధన్‌చే 'హాట్ ట్రిక్'

బీహార్—5 ఉత్తరప్రదేశ్—1

నాగాంగ్ (అస్సాం), అక్టోబరు 23: జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు మొదటి వర్గంలో నేడు బీహార్ జట్టు 5—1 గోల్సుతో ఉత్తరప్రదేశ్‌ను ఓడించినది.

ప్రథమార్థంలో బీహార్ జట్టు ఒక గోలు చేసినది. ఉత్తరార్థంలో బీహారీ బృందంతతిమ్మానాలుగు గోల్సు, ఉత్తర ప్రదేశ్ ఆటగాళ్ళు ఒక గోలు చేశారు.

బీహార్ తరపున సెంటర్ ఫార్వర్డ్ బిధన్ బరువుగా మొదటి మూడుగోల్సు చేసి 'హాట్ ట్రిక్' సాధించాడు. రైట్ ఇన్ పి. ఛటర్జీ, లెఫ్ట్ అవుటు జబ్బార్ చెరొక గోలు చేశారు. ఉత్తర ప్రదేశ్ తరపున లెఫ్ట్ అవుటు గుప్తా ఒక గోలు చేశాడు.

ఈపోటీలో మొదటివర్గంలో బీహార్ ఉత్తరప్రదేశ్ జట్ల కార్యక్రమం సమాప్తమైనది. మూడు పోటీలలో బీహార్ జట్టు రెండు పాయింట్లు సంపాదించినది. ఉత్తరప్రదేశ్‌కు ఒక్క పాయింటు కూడా లభించలేదు. ఈ రెండు జట్లు జాతీయ పోటీల నుంచి నిష్క్రమించినవి.

ఈ వేళ ఆటస్థాయి చాలాతక్కువగా ఉన్నది. బీహార్ బృందంచే పైచెయిగా ఉన్నది. మైదానస్థితి కూడా వారికే అనుకూలంగా ఉన్నది. ఉత్తరప్రదేశ్ ఫార్వర్డ్సు కొలది పర్యాయాలు దాడులు సాగించినా వారిని బీహార్ బాక్సు విజయవంతంగా నిరోధించారు.

జట్లు: బీహార్ — ఎ. ముఖర్జీ; బలదేవ్, జి. దాస్, జి. లాల్జీ, ఎస్. చక్రవర్తి, అబదేశ్, గణేశ్, పి. ఛటర్జీ బిధన్, ధన్ బహదూర్ జబ్బార్.

ఉత్తరప్రదేశ్— శంకర్, ధాప్తా, రావత్, సురేందర్, కమలా, అమల్ సేన్, ఘోష్, మధుర ప్రసాద్, కెయిజర్, శాంత్ బహదూర్, గుప్తా.

రిఫరీ—ఎస్. సింగా (అస్సాం). లైన్స్‌మన్—ఎ. జయరామన్ (బొంబాయి), కాప్టన్ డి. సింగా (సర్వీసెస్). రెఫరీ సర్వీసెస్, బొంబాయి జట్లకు పోటీ జరుగుతుంది.

భారత హాకీజట్టు గెలుపు

లైప్‌జిగ్ (తూర్పుజర్మనీ), అక్టోబరు 23: భారత హాకీజట్టు నేడు ఇక్కడ 2-1 గోల్సుతో తూర్పుజర్మనీ జట్టును ఓడించినది. ప్రథమార్థంలో ఉభయ పక్షాలవారు చెరొక గోలు చేశారు.

సుందరం బౌలింగ్ ప్రతిభ

మద్రాసు, మైసూరు జట్ల క్రికెట్ పోటీ ప్రారంభం

బెంగుళూరు, అక్టోబరు 23: — పి. రామచంద్రరావు మెమోరియల్ జూనియర్ క్రికెట్ టూర్నమెంటులో మద్రాసు, మైసూరు జట్ల మూడురోజుల పోటీ నేడు ఇక్కడ ప్రారంభమైనది. మైసూరుజట్టు మొదటి ఇన్నింగ్సులో 175 పరుగులకు అవుటు అయినది. ఆట ముగిసే వేళకు మద్రాసుజట్టు మూడు వికెట్లు నష్టానికి 67 పరుగులు చేసినది.

మైసూరు ఇన్నింగ్సులో ఎస్. కృష్ణమూర్తి (49), ఎస్. కృష్ణ (46) సమర్థంగా బాట్ చేశారు. మద్రాసు బౌలర్లలో పి.ఆర్. సుందరం 25 పరుగులకు అయిదు వికెట్లు తీసుకొన్నారు.

జాతీయ టెన్నిస్ పోటీలు ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 23: జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఢిల్లీలో 1960 జనవరి 4 వ తేదీనుంచి జరుగుతవి. ఆసియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ ఏడాది డిసెంబరు 21 నుంచి 1960 జనవరి 3 వ తేదీ వరకు జరుగుతవి. ఈ రెండు ఛాంపియన్‌షిప్సులో పాల్గొనడానికి అమెరికా, బ్రిటన్, ఇటలీ, రష్యా, జపాన్, ఆస్ట్రేలియా దేశాల ప్రముఖ ఆటగాళ్ళు అందరిని ఆహ్వానించాయి.

భారతీయ ఆటగాళ్లను తరిఫీదుచేయడానికి తగు శిక్షకుని సిఫార్సు చేయమని హెచ్. హోప్మన్ (ఆస్ట్రేలియా)ను కోరడానికి అఖిల భారత లాన్ టెన్నిస్ సంఘం కార్యవర్గం నిర్ణయించినది.

దక్షిణ భారతదేశంలో టెన్నిస్ టూర్నమెంట్లు ఈ దసుపు పేర్కొన్న తేదీలలో జరుగుతవి: మద్రాసులో అఖిలభారత హార్డ్ కోర్టు ఛాంపియన్‌షిప్స—1960 జనవరి 18 నుంచి 24 వరకు. మైసూరు ఛాంపియన్‌షిప్స - 1960 జనవరి 25 నుంచి 31 వరకు. కేరళ ఛాంపియన్‌షిప్స్ - 1960 ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు. మద్రాసు ఛాంపియన్‌షిప్స్ - 1960 మార్చి 7 నుంచి 13 వరకు.

పటేల్ నైపుణ్యం

గుంటూరు క్రికెట్ పోటీ డ్రా

విజయవాడ, అక్టోబరు 22: — గుంటూరులోని రన్‌బీట్రోఫీ మైదానంలో క్రిందటి ఆదివారం గుంటూరు వైద్య కళాశాల జటుకు, విజయవాడ ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్ జట్టుకు జరిగిన వోటీ డ్రా అయినది.

స్కోరు వివరాలు:

గుంటూరు వైద్య కళాశాల జట్టు—90 (చంద్ర 89; బి. ఆర్. పటేల్ 26 పరుగులకు నాలుగు, జి. రామకృష్ణ 84 పరుగులకు నాలుగు, పి. రాజగోపాల్ 8 పరుగులకు రెండు.)

ఫ్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్ జట్టు—అరు వికెట్లకు 87 (బి. ఆర్. పటేల్ 43; అళ్వనీకుమార్ 26 పరుగులకు రెండు, ఎమ్. వి. ఎస్. రావు 16 పరుగులకు 2).

భారత వాలీబాల్ జట్లు

పర్యటన సమాప్తం

కొలంబో, అక్టోబరు 23: — నేడు ఇక్కడ జరిగిన ఆఖరి వాలీబాల్ టెస్టులో భారతీయ మహిళల జట్టు మూడు గేమ్సులో సింహళాన్ని ఓడించినది. స్కోరు 15-4, 15-10, 15-5, మొదటి రెండు టెస్టులలో కూడా భారతజట్టు గెలుపొందినది.

పురుషుల జట్లకు జరిగిన ఆఖరి టెస్టు నాలుగవ గేమ్‌లో నిలుపుచేశారు. రెండు గేమ్సులో భారతజట్టు, ఒక గేమ్‌లో సింహళం జట్టు గెలుపొందినవి.

మొదటి రెండు టెస్టులలో గెలుపొందిన కారణంచేత మొత్తంమీద భారత జట్లకే విజయం లభించినది.

నేటితో సింహళంలో భారతజట్ల పర్యటన సమాప్తమైనది. ఈ పర్యటనలో భారతజట్లు పేటిమి చెందలేదు.

సంగ్రహ వార్తలు

ఈ ఏడాది మొదటి డివిజన్, రెండవ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించకుండా ఉండడానికి మద్రాసు ఫుట్‌బాల్ సంఘం నిశ్చయించినది.

సంగీత నృత్య కళాశాల

విజయవాడలో ఏర్పాటు: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 23: త్వరలోనే విజయవాడలో సంగీత నృత్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇవాళ మా ప్రతినిధితో చెప్పారు.

విజయవాడలో ఈ కళాశాల నిర్వాటుకు మొదట్లో రు 70 వేలు తరువాత ఏటేటా రు 85 వేలు ఖర్చు అవుతుందని అంచనా. ఇటీవలే ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తిరుపతిలో దేవస్థానం వారు నిర్వహించే సంగీత, నృత్య కళాశాలను ప్రారంభించి వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది విజయనగరంలోని మహా రాజావారి సంగీత నృత్య కళాశాలను తీసుకొని వున్నారు. హైదరాబాద్‌లో సంగీత, నృత్య ప్రభుత్వ కళాశాల ఒకటి పని చేస్తున్నది. ఈ కళాశాలతో రాష్ట్రంలో నాలుగు పెద్ద సంగీత, నృత్య కళాశాలలు ఏర్పడుతవి.

కోర్టు ధిక్కరణ దరఖాస్తు

హైకోర్టులో త్రోసివేత

హైదరాబాద్, అక్టోబరు 22: విచారణలో వున్న విషయంపరించి తమకీ లాయర్లకు వుత్తరం వ్రాశారని ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్‌ను ప్రతివాదిగా పేర్కొంటూ దాఖలు అయిన కోర్టు ధిక్కరణ దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి అన్వారీలతో కూడిన డివిజన్ బెంచి త్రోసివేశారు.

ఇల్లాంటి సందర్భాలకు కోర్టు ధిక్కరణలు చట్టం పరిధిచదనీ అదీగాక ప్రతివాది లేఖరతుగా క్షమాపణ ప్రకటించి దోష పరిహారం చేసుకున్నారనీ న్యాయమూర్తులు చెప్పారు.

ఆకాశవాణి

సోమవారం, అక్టోబరు 26

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: రామదాసు కీర్తనలు 7 తెలుగు వా 7-15 జియాల్ హసన్: సితార్ 7-45 సంగీత శిక్షణ 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 హిందూస్తానీ సంగీతపాఠం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే) 1 ప. భువనేశ్వరి 1-30 జియాల్ హసన్: సితార్ 1-50 తెలుగు వా 2 వేణువు 2-10 ఉ. వా. 2-20 మధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి 3-45 పాఠశాలలకు (ఆంగ్లం)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 హిందీలో కార్యక్రమము 7 తెలుగు వా 7-15 ఖవ్వాలి 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (బెంగుళూరు నుండి రిలే) 9 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా. 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ పలే, 8-45 ప్రసార సమాప్తి.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ పలే, 2-00 వేణువు, 2-20 ప. భువనేశ్వరి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, 8-45 ఎ పలే.

(69.14 మీటర్లు)

సా॥ 6-00 ఎ పలే, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకార్యక్రమము, 9.30 ఎ పలే, 9-15 లలిత సంగీత్, 9-30 రేడియో సంగీత్, 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

(557.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుశోదయం 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7 తె. వా. 7-15 జియాల్ హసన్: సితార్ (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1 ఒలేటి వెంకటేశ్వర్లు 1-30 గాత్రసంగీతం 1-50 తె. వా. 2 ప్రసార సమాప్తి, 3-30 శ్రోతలుకోరిన పాటలు 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 8 ఆం. వా. 9-15 లయవిన్యాసం 9-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ

ఉద్యోగులు కావలెను

మా కేలండర్లు, పెయింట్స్ అమ్మేందుకు నెలకు రు 70 నుండి రు 100/- జీతంపై ఏజంట్లు కావలెను. కుటేరా పెర్ ఫ్యూమర్సు, తణుకు.

జ్యోతిషం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులో పేనిమీరు నీలు చేసి పంపిన కవరు చిప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతో పాటు చేర్చి వి. పి. చేయుటకు రు. 2/- శ్రీ దేవీ ప్రసన్న బెంగుళూరు—2.

మీకు నాణ్యతే కావాల్సి ఉంటే...

కొనండి KG బ్రాండు

గొప్ప నాణ్యమైన జిప్ ఫాజనర్స్

★ దేశమందంతటిలోను పెద్దదగు మా ఫ్యాక్టరీలోని పర్ ఫెక్ట్ కండిషనింగ్ వల్ల విశ్వసనీయమగు మాన్యము.

★ అతి వసీనమైన పూర్తి ఆటోమేటిక్ యంత్రాలవల్ల గొప్ప నాణ్యత. "YKK" జిప్ ఫ్యాక్టరీవల్ల నిపుణ సహాయము.

★ ఇప్పటికే గొప్ప నాణ్యతగల్గిన మా జిప్ ఫాజనర్లను ఇంకను వాడుచేయుటకు వంతత సరిశోధన.

★ వచ్చే నెలలో రాబోవుచున్న ప్రొత్త సెమీస్లైనవల్ల, ఇద్దరు విదేశీయ నిపుణులవల్ల యింకను ఎంతో గొప్పదగు అభివృద్ధి.

కెన్-గ్వాన్ కంపెనీ కలకత్తా ప్రైవేట్ లిమిటెడ్.

5-బి, కైవ్ మాల్ స్ట్రీట్, కలకత్తా-1. ఫోన్: 22-7026

ఏజంట్లు:

బొంబాయి: జి. ఎదర్టన్ అండ్ కం. ప్రై. లి., 28, ఎపోలో స్ట్రీట్, బొంబాయి-1. ఫోన్: 252669.

దక్షిణ ఇండియా: కె. ఆర్. అండ్ కంపెనీ, 40, చిన్నతంబి విధి, మధ్రాసు-1. ఫోన్: 3519.

Kalpana

తేలిక
వాయిదాలపై
ఎక్కువ దర
చెల్లించకుండానే కొనండి

- ఇంతకు ముందెన్నడూ ఇలాంటి సౌకర్యం కలిగించబడలేదు
- ఈ ఎర్పాట్లు 1959 డిసెంబరు 31 వ తేదీ వరకే వుండును
- మీరు ఎంత తొందరగా కొంటే వాయిదా మొత్తం అంత తక్కువగా వుండును.

ఇతర వివరాలకొరకు మీ సమీపంలోగల ఉషా వంకాల వ్యాపారిని కలుసుకోండి

ఉషా నుకొని నిశ్చింతగా వుండండి

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.

ఏజెంట్లు: మెసర్స్ నికెంట్సు & డిస్ట్రిబ్యూటర్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

విజ్‌డం దంతవైద్యుని
సలహాను
అనుసరించండి

Wisdom REGD.

దీనితో ఉదయం
సాయంత్రం తోమండి

పండ్లు ఆరోగ్యంగా వుండడానికి ఉదయము-రాత్రి—ఇంకను సాధ్యమైతే భోజనం చేసిన తరువాత ప్రతిసారి క్రమం తప్పకుండ పండ్లను శుభ్రపరుచుకొనడం అవసరం. పండ్ల సందున ఇరుక్కున్న ప్రతి అహారపు పదార్థమును తీసివేయడానికి తగిన టూత్ బ్రష్ కావాలెను. కావ విజ్‌డం వాడండి. పూర్తిగా శుభ్రం చేసేట్టు ఇది డిజైను చేయబడింది. విజ్‌డం డిజైనులో ఈ ప్రత్యేక లక్షణాలను గమనించండి. వాడటానికి సులభంగావుండేట్టు వంకర హాండిల్, నోటిలో అన్ని కోణాలకు పోయేట్టుపాట్టి బ్రష్ హెడ్, పంటిప్రతిభాగం అందుకోడానికి టేపర్డ్ నైలాన్ కుచ్చులు.

విజ్‌డం బ్రష్‌లోని కుచ్చులు చాలకాలం మన్నుతాయి. మిస్టర్ రులో విజ్‌డంరోపం అడగండి.

Wisdom REGD.

చిరకాలం మన్ను
టూత్ బ్రష్

108

అభివృద్ధి ప్రణాళికలకు విదేశాల ఆర్థిక సహాయం

శ్రీ మొరార్జీ ఆశాభావం: తన ఆరువారాల పర్యటనపై కేంద్రమంత్రి వర్గానికి నివేదిక

న్యూఢిల్లీ, అక్టోబరు 23: భారతదేశ అభివృద్ధి ప్రణాళికల అమలుకు విదేశాల సహాయం లభ్యమయ్యే అవకాశాలు ఉన్నవని భారతప్రభుత్వ ఆర్థికశాఖమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి సాయంకాలం కేంద్ర మంత్రివర్గానికి నివేదించినట్లు తెలుస్తున్నది. శ్రీ దేశాయ్ బ్రిటన్, అమెరికా, జపాన్ దేశాలలో ఆరువారాలపాటు పర్యటించి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆ యా దేశాలలో తాను జరిపిన చర్చలుగురించి ఆయన కేంద్ర మంత్రివర్గానికి నివేదించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలుకు కనీసం ఇప్పటి స్థాయికి తగ్గకుండానూ, అంతకుమించి కూడా విదేశాల ఆర్థిక సహాయం లభ్యం అవుతుందని శ్రీ దేశాయ్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది.

మూడవ ప్రణాళిక గురించి, భారతదేశానికి అవసరమయ్యే సహాయంగురించి ఆర్థికశాఖమంత్రి అమెరికా ప్రభుత్వ ప్రతినిధులతో, కాంగ్రెసు నాయకులతో, వాణిజ్య పారిశ్రామిక వర్గాల నాయకులతో సంభాషణలు జరిపారు. ఇదమిత్థంగా భారతదేశానికి కావలసిన మొత్తాలుగురించి మాత్రం చర్చలు జరగలేదు.

అమెరికాలో వాతావరణం భారతదేశానికి సుముఖంగా ఉన్నదని, అభివృద్ధి ప్రణాళికల అమలుకు తోడ్పడాలని ఉభయపక్షాల (డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు) వారు అధికంగా కోరుతున్నారని శ్రీ దేశాయ్ కేంద్రమంత్రులకు తెలియజేశారట. భారతప్రభుత్వం రోజాంగ వ్యవహారాలలోను, విదేశాంగ వ్యవహారాలలోను అనుసరిస్తున్న విధానాలపట్ల అమెరికాలో ఈసాడు ఇతోధికమైన సానుభూతి ఉన్నదట.

మూడవప్రణాళిక తయారీ

శ్రీ దేశాయ్ పర్యటన ఫలితంగా ఇప్పుడు కొంత ఆశాభావంతో మూడవ ప్రణాళిక రూపొందించడానికి పూనుకొనవచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు. అమలు పరచడానికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ప్రణాళిక రూపొందించేపక్షంలో లోగడ తీసుకున్న ఋణాల తీర్మానం బాపక వాయిదాలు కలుపుకొని సుమారు 2,000—2,500 కోట్ల రూపాయల విదేశీద్రవ్యం అవసరంఅవుతుందని వారు సూచిస్తున్నారు.

పోలరెట్ యూనియన్, తూర్పు యూరోపుదేశాలు సహాయంచేయడానికి వాగ్దానం చేసిఉన్నవి. కమ్యూనిస్టు దేశాలతో జరుపుకున్న వాణిజ్య ఒప్పందాల ఫలితంగా అదనంగా మరికొంత విదేశీద్రవ్యం లభిస్తుంది. విదేశీయుల పెట్టుబడులద్వారా కొంత సమకూరుతుంది.

అమెరికా నున్నగు పశ్చిమ మిత్రదేశాలవల్ల ఇప్పటిస్థాయికి తగకుండానూ, ఇతోధికంగానుకూడా సహాయం లభిస్తుంది. ఈ పరిస్థితిదృష్ట్యా భారతప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలను అమలు పరచగల స్థితిలో ఉంటుందని, తరువాతి ఇతరులపై ఆధారపడవలసిన అవసరం లేనిస్థితి ఏర్పడుతుందని అభిజ్ఞ వర్గాల వారు విశ్వసిస్తున్నారు.

అమెరికా అభివృద్ధి ఋణాల నిధి విధానంలో మార్పు

అమెరికా అభివృద్ధి ఋణాల నిధి విధానంలో మార్పులవల్ల భారతదేశానికి కొని తిదితిరిమైన పరిణామం ఏమీ చేకూరదని అభిజ్ఞులు సూచిస్తున్నారు. ఇప్పుడూకూడా ఆనిధి ఋణంగా ఏంజూరుచేసే మొత్తంలో నూటికి సుమారు 75 వంతుల వరకు అమెరికాసరకులు కొనడానికి వెచ్చించవలసి వస్తున్నది. అమెరికా ఇచ్చే ఋణాలతో ఉక్కు కర్మాగారాల స్థాపించడం భారతప్రభుత్వానికి సమ్మదాయకమైన విషయం. అమెరికా ధరలు అధికంకావడమే దీనికి కారణం. అయితే ఈ కొత్తవిధానాన్ని కఠినంగా అమలుపరచడం అమెరికాకు కూడా సమ్మదాయకమైనదని అమెరికా అధికారులు గుర్తించగలరని ఇక్కడివారు ఆశిస్తున్నారు. విశేషాలతో ఇచ్చిపుచ్చుకొనే విషయంలో అమెరికాలోటు భర్తీచేయడం సాధ్యమైతే ఈ కొత్త విధానం అమలుపరచడానికి అమెరికా పూనుకొనక పోవచ్చుకూడా.

పింఛన్ మీద వృత్తిపన్ను

హైకోర్టులో రాజాజీ 'రిట్' దరఖాస్తు

మద్రాస్, అక్టోబరు 23: పింఛను మీద వృత్తిపన్ను విధింపును సవాలు చేస్తూ శ్రీ రాజగోపాలాచారి తరపున వచ్చిన రిట్ దరఖాస్తును ఇవాళ హైకోర్టులో న్యా॥ ఎన్. గణపతి పిళ్లే దాఖలు చేసుకొని మూడు వారాల్లో నోటీసు తిరిగి రావాలని ఆదేశించారు.

గవర్నరు జనరలు గాపని చేసినందుకు తనకు సాలీనా లభించే రు 15,000 ల పింఛన్ మీద సిటిమునిసిపాలిటీల చట్టం క్రింద వృత్తిపన్ను విధించి వెల్లించవలసిందిగా కార్పొరేషను వారు నోటీసు ఇచ్చి వున్నారనీ ఇది అక్రమ మనీ రిట్ దరఖాస్తుతో పాటు దాఖలుచేసిన అఫిడవిట్‌లో రాజాజీ పేర్కొన్నారు.

1959 లో వరద నష్టం

రాష్ట్రాలనుంచి వివరాల సేకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: వర్తమాన సంవత్సరంలో వరదలు, అంటువ్యాధులు, ధూళికంపాలవల్ల సంభవించిన నష్టాల వివరాలను సేకరించవలసిందిగా కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. సంభవించిన నష్టాలను గురించి సాధ్యమైనంత త్వరలో అందవలాలు తయారైతే ఆర్థిక సంవత్సరం పూర్తయిన వెంటనే కేంద్రం గ్రాంటుగాను ఋణంగాను యివ్వడానికి వీలవుతున్నదను ఉద్దేశ్యంతో పై చర్యతీసుకుంటున్నారు. అట్టి నష్టాలు సంభవించినప్పుడు బాధితుల సహాయానికయ్యే ఖర్చును ముందుగా రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయి. అయితే ఆ విధంగా రాష్ట్రాలు ఖర్చు పెట్టిన మొత్తంలో సగం వంతు రెండుకోట్ల రూపాయలకు మించదగ్గదానూ, అంతకు మించిన దానిలో వాల్గింట మూడు వంతుల మొత్తాన్నీ కేంద్రం గ్రాంటుగా యిస్తుంది.

1958-59 వ సంవత్సరపు లెక్కలను బట్టి భారత ప్రభుత్వం రూ. 2.78 కోట్లు గ్రాంటు క్రింద రూ. 8.5 కోట్లు ఋణం క్రింద రాష్ట్రాలకు యిచ్చినట్లు తేలింది. ఇదిగాక కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రజలకు సమనిహారణ నిధినుంచి రూ. 54,000 విలువగా యిచ్చింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ 17 లక్షల పౌనుల పాలపొడినీ, ఒకలక్షకోట్లకు క్వినైన్ బిళ్ళలను యిచ్చింది. కేంద్ర రక్షణమంత్రిత్వశాఖ కూడా ఆహార పదార్థాలను, కంబళ్లను, మంగులను, ఉడుపులను బాధితులకు విమానాలలోంచి క్రింద పడవేయడం మొదలైన సహాయాలు చేసింది.

అనంతపురంలో అగ్ని ప్రమాదం

జూనియర్ ఇంజనీర్ ఆఫీస్ రికార్డులన్నీ దగ్ధం

హైదరాబాదు, అక్టోబరు 23: ఈ నెల 21 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం జరిగి అనంతపురంలో కొత్తి ఆస్పత్రి భవనమునకు దగ్గరగా వున్న జూనియర్ ఇంజనీరు కార్యాలయం రికార్డులన్నీ తగులబడిపోయాయి.

ఆఫీసుమూసి వేసిన తరువాత రాత్రి 7 గంటలు 8 గంటలమధ్య పెద్దచేలుడు శబ్దం వినవచ్చినట్లు ఆతరువాతి కొంతసేపటికి మంటలులేచినట్లు తెలుస్తున్నది. ఆఫీసును తెరిచి చూచే సరికి అంతా కాలిపోయివుంది. ఈ చేలుడు, అగ్నిప్రమాదం గురించి పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

ఆదినారాయణరావు

ఉత్తమ సంగీత దర్శకుడుగా ఎన్నిక

బొంబాయి చలనచిత్ర విమర్శకుల సమితి, అంజలీ పిక్చర్స్ అధిపతి, సంగీత దర్శకుడు అయిన శ్రీ కె. ఆదినారాయణరావును 1958 వ సంవత్సరానికి ఉత్తమ సంగీత దర్శకుడుగా ఎన్నిక చేసి సత్కరించింది. హిందీ సుకుమార్లసుందరికి శ్రీ ఆదినారాయణరావు సమకూర్చిన, సంగీతానికి ఈ బహుమతిని ఇచ్చారు.

విమర్శకుల సమితి బహుమతులందుకొన్న ఇతర కళాకారులు ఉత్తమ నటీనటులు నూతన (సోనేకి చిడియా) రాజకపూర్ (ఫిర్ సుబహ్ హోగీ) ఉత్తమ చిత్రం తలాక్, ఉత్తమ దర్శకుడు శ్రీ బిమల్ రాయ్ (మధుమతి).

శ్రీ ఆదినారాయణరావు హిందీ చిత్రాలకు సంగీతం సమకూర్చడానికి ఇక తొలిసారి. ఈ విజయాన్ని పురస్కరించుకొని, అంజలీ పిక్చర్స్ సిబ్బంది గతవారం, ఆయన గౌరవార్థం మైలాపూరు పుడీలాండ్స్ హోటలులో విందు చేసి, అభినందనలు తెలిపారు.

భాగ్యదేవత

శ్రీ సారథీ స్టుడియోస్ వారి హాంఫిక చిత్రం 'భాగ్యదేవత' అక్టోబరు 28 వ ఆంధ్రలో విడుదల అయింది. సావిత్రి, జగ్గయ్య, రాజనులోచన, బాలయ్య, లక్ష్మి, రేలంగి, సూర్యకాంతం, పెరుమాళ్ళు, నిర్మల మొదలగువారు ఇందులో పాల్గొన్నారు. కథ మాటలూ తాపీ ధర్మారావు, పాటలు శ్రీశ్రీ, కొసరాజు, తాపీ వారాలు. సంగీతం వేణు సమకూర్చారు. దర్శకుడు తాపీ చాణక్య. నిర్మాత వై. రామకృష్ణ ప్రసాద్.

కన్నతల్లికీ, కట్టుకున్న భార్యకీ కూడా కాకుండాపోయే విషమ పరిస్థితిలో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని చాకచక్యంతోను, కొన్ని పనీ ప్రమాదాల సహాయంతోనూ అందరి అపోహలను పర్తి కాపురం నిలబెట్టుకున్న ఒక అమ్మాయికథను ఇందులో చిత్రించారు. ఆ అమ్మాయికి ఇష్టంలేని సంబంధం తెస్తుంది తల్లి. అందుకని ఆమె పీటలమీద పెళ్లి తప్పించుకు పారిపోయి, తాను ప్రేమించిన చిన్నవాడిని వివాహం చేసుకుంటుంది. ఇక్కడి పెళ్ళి అభాసయి రకడ జరిగే పరిస్థితిలో, ఆ అమ్మాయి చెల్లెలు ముందుకు వచ్చి అక్కకు తెచ్చిన పెళ్ళి కొడుకుని తానే కట్టుకుంటుంది. ఆమె భర్త మాత్రం, తప్పిపోయిన అమ్మాయి మీద పగబట్టి ఆమెకూ ఆమె భర్తకు అపోహలు కలిగించడం ద్వారా వారిని చేరు చేస్తాడు.

దక్కని ఈ కథను దర్శకుడు లేని పోని చాదస్తాలు లేకుండా చురుకుగానే చిత్రించినా, పాత్రల రూపకల్పన సంఘటనల సమన్వయం మరింత కట్టుదిట్టంగా చేసివుంటే కథ రక్తకట్టే దనిపించింది. అక్కచెల్లెళ్లుగా, రాజసులోచన, సావిత్రి డాక్టరుగా బాలయ్య, మరదలు కాపరంలో కలతలు రేపిన శేఖరిగా జగ్గయ్య పటేంచారు. కాంపౌండరుగా రేలంగి, కోంటెకం పెట్టే అత్తగారుగా సూర్యకాంతం ఉత్సాహకరంగా నటించారు.

పల్లారావుగారి సంభాషణలు ఆద్యంతం అహ్లాదకరంగా ఒప్పాయి. ఆయన మాటలూ, రేలంగి హాస్యం కలిసిన సన్నివేశాలలో వినోదం పుష్కలంగా సమకూరింది. సంగీతం మనని పరవశులను చేయకపోయినా వింటున్నంత సేపు హాయిగా ఉంది.

రాం నారాయణ్ సన్సు షోరూం

మద్రాస్, అక్టోబర్ 23: ఫానిక్సు బ్రాండ్ బీరు, డాసి మిల్లులకు సేల్స్ జింగ్ ఏజంట్లు రాం నారాయణ్ సన్సు ప్రవేట్ లిమిటెడ్ వారు ఇవాళ్ళ నెం 23 రతిన్ బజార్‌లో షోరూం తెరిచారు. ప్రారంభోత్సవమునకు నగరంలోని వర్తక ప్రముఖులు పలువురు హాజరయ్యారు.

నెలవడినది! చదువుము!

10 ఉపనిషత్తుల మంత్రములతో

మాండూక్య రసాయనము

అను మాండూక్యోపనిషత్తునకు భాష్యము శ్రీ అనుభవానందులవారు సులభగా తెలుగులో అనుభవపూర్వకముగా రచించిరి. ఉపనిషత్తులన్నింటిలో మకుటమైన దీనిని చదివి తరింపుడు.

1/8 (కా-172 పుటలు-రు. 1-25 మాత్రం.

శ్రీ అనుభవానంద గ్రంథమాల, బాపట్ల.

పారి అండ్ కంపెనీ లిమిటెడ్

ఎంతో ఇష్టమైన

బ్రిటానియా

బ్రిటానియా బిస్కట్లు పసిపిల్లలకు ఎంతో మంచివి. ఏమంటే వాటిలో గల అవసరపు విటమిన్లు, పోషణకి పిల్లల విశ్వాహారం లోపి లోపాలను పూర్తిచేసి పుష్టినిచ్చి, ఆరోగ్యాన్ని పెంపొందించును. బ్రిటానియా అంటే పిల్లలకు యింతా అంతా ఇష్టం కాదు. ఎందువల్లో తెలుసా? తాము కరకరలాడుతూ దవిగావుంటి వారికి పంతృప్తినిస్తాయి.

బ్రిటానియా బిస్కట్లంటే పెద్దవారికి కూడా మహా ఇష్టం... వినేకవంకు లెప్పుడూ బ్రిటానియా బిస్కట్లనే కావాలంటారు. ఎందువల్లనంటే అవి నాణ్యతకు పాటలేనివి. అత్యంత రుచిగా వుంటాయి.

బ్రిటానియా బిస్కట్లు
మీ రిచ్చు డబ్బుకు శ్రేష్ఠమైనవి

బి బ్రిటానియా బిస్కెట్ కంపెనీ లిమిటెడ్



ఆశా సౌధాలు

మీ పిల్లల భవిష్యత్తుగురించి ఏమి ఆలోచిందారు? వ్యవసాయంలోగాని, విదేశాల పరిశ్రమలోగాని లేదా మరేదైనా వృత్తిలోగాని వారికి తగిన శిక్షణ యివ్వకపోతే తీవ్రమైన పోటీలతో నిండివున్న యీ ప్రపంచంలో మీ పిల్లలు అభివృద్ధి అయ్యే అవకాశాలులేవు.

వారి భవిష్యత్తునుగురించి మీరు తీవ్రంగా ఆలోచించి, అందుకు తగిన పథకాలు వేయాలి. అయితే, మీరు దీర్ఘకాలం జీవించి, అంతవరకు మీ ఆదాయం కూడా వస్తూవుంటేనే మీ ఆశలు ఫలించి మీ పథకాలు సఫలీకృతమౌతాయి.

కాని యీ విచిత్ర ప్రపంచంనుండి మీరు తొలగిపోయివస్తేతే మీ కలలుంటవు ఆశా సౌధాలన్నీ పేకమేడల్లా కూలిపోతాయి.

మీ జీవితాన్ని తగినంత మొత్తమునకు బీమాచేసి మీ పథకాలు సఫలీకృత మయ్యేటట్లు చూడండి.

జీవిత భీమా

—మీరు భీమా చేసిననాడే - మీకు రక్షణకలుగుతుంది

EP/LIC/SZ/7

చిత్తూరు తిరుపతులవద్ద రెండు బస్సు ప్రమాదాలు

మొత్తం 43 గురికి గాయాలు

చిత్తూరు అక్టోబరు 24: చిత్తూరు నుంచి మదరాసు వెళ్తున్న బస్సుఒకటి బొమ్మ సముద్రంగుండ ఇవాళ్ళ బోల్తాపడింది. 20 మంది గాయపడ్డారు. ముగ్గురికి బాగా గాయాలు తగిలినవి. గాయపడినవారిని చిత్తూరు ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతివద్ద ప్రమాదం! 33 గురికి గాయాలు

తిరుపతి, అక్టోబరు 22: రేణిగుంట నుంచి ఇక్కడికి వస్తున్న తిరుపతి దేవస్థానం బస్సులలో ఒకటి తిరుపతికి మైలున్నర దూరంలో నేటి ఉదయం బోల్తాపడింది. డ్రైవరూ, కండక్టరుతో సహా మొత్తం 33 గురికి గాయాలు తగిలినవి. బస్సుకు బాగా నష్టం జరిగింది.

మైసూరు ప్రభుత్వం యేర్పాటు చేసిన కిసాన్ యాత్రలోని వారిని రేణిగుంటనుంచి తిరుమలకూ, తిరుమలనుంచి రేణిగుంటకూ చేరవేయడానికి దేవస్థానానికి చెందిన ఆరు బస్సులను పంపించారట. వాటిలో నేటి ఉదయం ప్రమాదానికి గురి అయిన బస్సు మూడవదట. ముందర వెళుతున్న ఒక బస్సును దాటి వెళ్ళాలని, ఈబస్సు డ్రైవరు బాగా కుడివైపునకు వెళ్ళి బోల్తా పడినదట. గాయపడిన వారందరికీ తిరుపతి ఆసుపత్రిలో డా॥ టి. కనకరాజు, డా॥ జి. వి. అప్పారావు, డా॥ యన్. వి. రామకృష్ణన్ చికిత్స చేశారు. దెబ్బలు బాగా తగిలినవి కొని, అంతి ప్రమాదకరమైనవి కావు. ఈ యాత్రికుల సౌకర్యాల పంగతిని చూడవలసినదిగా దేవాదాయ, ధర్మదాయాల శాఖ కమిషనరు శ్రీ పి. లక్ష్మయ్య, తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగి శ్రీ సి. అన్నారావు, చంద్రగిరి అభివృద్ధి శాఖ ఉద్యోగి శ్రీ టి. టి. డి. కృష్ణారెడ్డి గారలను ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది. గాయపడిన వారిని ఆసుపత్రిలో ఈ అధికారులు చూచి, అవసరమైన యేర్పాట్లు చేయించారు.

స్వ. వి.

గంటల పంచాంగం

విశాఖపట్నం సం॥ఆశ్వయుజ బహు అష్టమి 1959 సం॥ అక్టోబరు 25 ఆదివారం
తి॥ అష్టమి 14-29 పుష్యమి 19-48
వర్జ్యం లేదు.
బహు నవమి అక్టోబరు 26 సోమవారం
తి॥ నవమి 15-18 ఆశ్లేష 20-57
వర్జ్యం 9-18 ల 10-58 కు.

ఆంధ్రపత్రిక
ఒకరితీయని ముసలంబిని
సరవత యుద్రియము తన మనంబును కగుడ
కొనుటకు నని పేయకునికి
కరాయిలము పరమదర పదమాల శెల్లన్
(మహాభారతము)

విశాఖపట్నం సం॥ఆశ్వయుజ బహు అష్టమి
ఆదివారం

పాక్ - భారత సరిహద్దులు

ఇప్పటికి పన్నెండు సంవత్సరాలుగా ఎటూ తేలకుండా ఇటు భారతదేశాన్ని, అటు పాకిస్తాన్‌ను చీకాకు పరుస్తున్న ప్రధాననమస్యలలో ఒకటి నేటికి పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది. భారత - పాకిస్తాన్‌ల ప్రతినిధులు మంత్రులుస్థాయిలో ఢిల్లీలోకలుసుకొని రెండుదేశాల తూర్పుసరిహద్దుల తగాదాలను పరిష్కారం చేసుకునే నిమిత్తం మంతనాలు సాగించి కృతకృత్యులైనారు. ఇది ఈ రెండుదేశాలు మాత్రమేగాక సర్వ ప్రపంచం సంతోషించవలసిన విషయం. ఎందుచేత నంటే ఈ రెండు దేశాలమధ్య ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని స్థితిలో అందరినీ ఉంచుతున్న తగాదాలలోఒకటి ఈవిధంగా సౌమ్యంగా పరిష్కారం కానుండడంవల్ల తక్కిన తగాదాలు కూడా (కాశ్మీరు, సింధు జలాలు, అప్పులుపాలుపంచడం వంటివి) తేలు, కోడానికి వీలైన వాతావరణం త్వరలో ఏర్పడగలదని ఆశించవచ్చు.

ఇంతవరకు ఈ వివాదాలను పరిష్కరించుకో లేకపోయినందువల్ల అటు పాకిస్తాన్, ఇటు భారతదేశం కూడా అనేక కష్టనష్టాలకు గురికావలసివచ్చింది. అభివృద్ధి పనులకు కేటాయించుకోవలసిన ధనాన్ని రక్షణకు ఖర్చుపెట్టుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. అంతేగాక సరిహద్దుల్లో వర్తక వ్యాపారాలు దెబ్బతిని ప్రజలలో భీతావహం ఏర్పడి అస్థిమితమైన స్థితిని ఎదుర్కొనవలసివచ్చింది. ఈ పరిస్థితిని సర్దుకోవాలంటే సరిహద్దు సమస్యలను పరిష్కారం చేసుకొనక తప్పనిస్థితి ఏర్పడింది. పాక్ అధినేతలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించారనడానికి ఈ మంతనాల విషయమై మొదటినుంచీ వారు పట్టుదలతో వ్యవహరించి వుండడమే తార్కాణం.

భారతదేశం మొదటినుంచి ఈ తగాదాలలో ఉదారమైన వైఖరినే అవలంబిస్తూవస్తున్నది. రాడ్‌క్లిఫ్ బాగే అవార్డులపట్ల భారతదేశం అనుసరించిన పద్ధతిని ఆ పెద్దలే అభినందించివున్నారు. నెహ్రూ-నూన్ ఒప్పందం జరిగినప్పుడు స్వదేశీయుల ఆగ్రహావేశాలను సైతం ఎదుర్కొని ప్రధాని నెహ్రూ పాకిస్తాన్‌కు కొన్ని ప్రాంతాలు ధారాదత్తం చేశారు. అయితే పూర్వం పాకిస్తాన్ అధికారులు ఈ ఔదార్యాన్ని ఆ పార్థం చేసుకున్న కారణంచేత పరిస్థితులు ఎంతమాత్రం బాగుపడలేదు. ఇప్పుడు ఆ అధికారులకు కూడా సంగతి సందర్భాలు తెలిసివచ్చినవని ఈ కొత్త ఒప్పందాన్నిబట్టి మనం భావించవలసి వస్తున్నది.

భారతదేశం తూర్పుసరిహద్దులలో ఇంతవరకు సాగుతూ వచ్చిన తగాదాలలో ప్రధానమైనవి తుకేర్ గ్రామ, పథేరియా రిజర్వ్‌ప్రాంతాలనుగురించి వచ్చినవే. తుకేర్ గ్రామం భారతదేశానికి చెందినది. దాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుని కూర్చున్నది. ఇప్పుడు ఈ మంతనాల ఫలితంగా దాన్ని వదలి పెట్టడానికి పాకిస్తాన్ అంగీకరించింది. పథేరియా అడవులవిషయంలో భారతదేశం పాకిస్తాన్‌పట్ల ఔదార్యం చూపించి రాడ్‌క్లిఫ్, బాగే అవార్డులను మార్చడానికికూడా అమోదించింది. ఇందువల్ల భారతదేశం తాలూకు కొన్ని ప్రాంతాలు పాకిస్తాన్ పరం అయ్యేఅవకాశంవున్నా ఇందుకు విచారించవలసిన అవసరం లేదు. రెండు దేశాల మధ్య స్నేహానుబంధాలు నిర్మించుకోడానికి ప్రజలను, దేశాలను పీడిస్తున్న ఈ తగాదాలను పరిష్కారం చేసుకోడానికి ఈమాత్రం త్యాగం చెయ్యడంలో పెద్ద దోషమేమీ లేదు.

ఇప్పుడు ఈ ఒప్పందం కుదిరినందువల్ల ఇతరమైన లాభాలు కూడా కొన్ని కలుగుతున్నవి. ఈ సమాలోచనలలో ప్రదర్శించిన స్నేహభావమే ఇతర చిక్కుసమస్యలపట్లకూడా ప్రవర్తిలితే అవి కూడా సౌమ్యంగా పరిష్కారంఅయ్యే అవకాశం తప్పక కలుగుతుంది. ఈ ఒప్పందంలో కుదిరినట్లే తక్కిన విషయాలలోనూ సంపూర్ణమైన అంగీకారం కుదిరే పరిస్థితి ఏర్పడుతుంది. ఒప్పందాన్ని కుదుర్చుకొని పాకిస్తాన్‌కు బయలుదేరిపోతూ పాక్ ప్రతినిధి జనరల్ ఫ్రేజర్ అన్నట్లు "గతాన్ని అంతా మరిచిపోవాలి. భవిష్యత్తును గురించి శ్రద్ధ వహించాలి." అప్పుడుగాని రెండుదేశాలు వేగువేరు పద్ధతులను, మార్గాలను అనుసరిస్తున్నవే అయినా స్థిమితమైన మనుగడ సాగించి తమతమ ప్రజలకు శాంతి సౌఖ్యాలను సమకూర్చలేవు.

నదీలోయ ప్రాజెక్టులలో వ్యయం

లెక్కల సమన్వయానికి ప్రత్యేక శాఖ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: నదీలోయ ప్రాజెక్టులకు సంబంధించిన ఉత్పత్తి వ్యయం విషయంలో లెక్కల తియారీలో ఏకైకవిధానాన్ని రూపొందించడానికి భారతప్రభుత్వం కేంద్ర జలవిద్యుచ్ఛక్తిపథకాలలో ఒక ఖర్చు అగుపుశాఖను ఏర్పరచారు. ఆ ప్రాజెక్టు పద్దు కూడా ఇటువంటిఖర్చు అగుపుశాఖలను ఏర్పాటు చేసి కేంద్రప్రభుత్వంతో కృషిచేయాలని రాష్ట్రాలనూ, ప్రాజెక్టు అధికారులనూ కోరారు.

మోటూరు పంచాయతీసమితిఎన్నికలు

144 వ నిబంధన అమలు

గుడివాడ, అక్టోబరు 23: మోటూరు పంచాయతీ సమితి ఎన్నికలను రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. కుమారస్వామి రెడ్డి ఇవాళ్ళ జరిపించారు. పరిశీలకుల ప్రతినిధిగా ఒకరూ, షెడ్యూల్ తరగతుల ప్రతినిధులు ఇద్దరు సాంఘిక సేవకులు ఇద్దరూ సహకార రంగ కార్యకర్తలు తరఫున ఒకరు ఎన్నికైనారు. 48 పంచాయతీలు అభ్యర్థులు ఈ ఎన్నికలో పాల్గొన్నారు. గెలిచిన వారిపేర్లు (1) అట్లాకి పరోజనీ దేవి (2) శ్రీ ఎమ్. వీరయ్య (3) శ్రీలంకపల్లి చంద్ర కాంతయ్య (4) మంటవ రాజేశ్వరమ్మ (5) శ్రీ కె. శ్రీనివాసరావు (6) శ్రీ కె. మధు సూదనరావు.

ఈ ఎన్నికల సందర్భంలో ఉభయ పార్టీల మధ్య ఆవేశకావేషాలు ఎక్కువకాగా ఈనెల 21 నుంచి 30 వ తేదీ దాకా 144 వ నిబంధనను మోటూరు గ్రామంలో అమలు జరుగుతు ఉత్తరువులు జారీచేశారు. పోలీసు బందోబస్తు చక్కగా యేర్పాటైనది.

(స్వ. వి.)

భారత గస్తీ పోలీసుల వధ

(1 వ పేజీ తరువాయి)

భారత విదేశాంగ శాఖ అధికారులు నేటి సాయంకాలం చైనా రాయబారి శ్రీ పాన్ జులిని పిలిపించి భారత భూభాగంలోకి చైనా దళాలు అక్రమంగా ప్రవేశించి నందుకు తీవ్రనిరసన తెల్పుతూ ఒక పత్రం అందజేశారు.

చైనావారు అరెస్టుచేసిన భారతీయులను వెంటనే విడుదల చెయ్యవలసిందని భారత భూభాగంనుంచి చైనాదళాలను వెంటనే ఉపసంహరించుకో వలసిందని భారత ప్రభుత్వం కోరింది.

భారత్‌కు కలిగిన నష్టం వివరాలు ఇదమిత్థంగా తెలిసినమీదట తగినంత నష్టపరిహారం కోరే హక్కు తమకు కలదని భారత్ విశదంచేసినట్లు పేజీ క్కడ అధికార పూర్వకమైన ప్రకటన వెలువడింది.

చైనా నివేదిక తిరస్కృతి

చాంగ్ చెన్మోలోయలో జరిగిన సంఘటనలపై చైనాపంపిన నివేదికను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. ఢిల్లీకిచేరిన వార్తలకు చైనాకథనం విరుద్ధంగా వున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

కేంద్ర మంత్రివర్గం నేడు సాయంకాలం సమావేశమై చాంగ్ చెన్మోలోయ పరిస్థితులనుంచి తర్జించిన నేపథ్యంలో విదేశాంగశాఖ చైనా రాయబారిని పిలిపించి నిరసనపత్రం అందజేసింది.

భారత గస్తీ పోలీసు బృందంలో 60 మంది వున్నారు. వీరిలో ఎంతమందిని చైనావారు బందీలుగా తీసుకొనివెళ్ళినారో యింకా తెలియలేదు. కొల్పులు గురించి వార్తలు సంపూర్ణంగా యింకా రావలసివున్నవి. తత్ఫలితంగా కొల్పుల సంఖ్య కూడా యిదమిత్థంగా తెలియలేదు.

సరిహద్దు రక్షణ బాధ్యతను స్వీకరించుకున్నప్పటికీ భారత సరిహద్దులో గస్తీ తిరిగే పోలీసులపై ప్రధానంగా గైఫిల్సు వున్నవి.

టిబెట్ వైపునుంచి న్యూనాగర్, కర్నాక్ పోర్టులకు ఉత్తరంగా వున్న లడఖ్ మండలంలోనికి చైనావారు అక్రమంగా ప్రవేశించినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో ఈ వరకు చైనావారు దురాక్రమణ జరిపినట్లు లోగడ శ్రీ చౌ-ఎన్-లై కు ప్రధాని నెహ్రూ వ్రాసిన ఒక లేఖలో ధైర్యగు చేసివున్నారు కూడా. అక్సయ్‌చిన్ వద్ద చైనావారు నిర్మించిన రోడ్డుకు దక్షిణంగా సంఘర్షణ జరిగిందంటు న్నారు. భారతదేశ పటాలలో చైనా-భారత్ సరిహద్దుగా పేర్కొన్న లేఖకు ఈనల పశ్చిమంగా 40-50 మైళ్ళ దూరంలోనికి చైనావారు చొచ్చుకొని వచ్చినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

"ఈ సరిహద్దుగురించి చైనా వారికి ఎటి అభ్యంతరాలనుకాని, సందేహాలను కాని ఆస్కారం లేదు. సంప్రదాయంగా వున్న ఈ సరిహద్దు గురించి ఆగస్టు 13 వ తేదీన చైనా విదేశాంగ శాఖ కార్యాలయానికి అందజేసిన "నోట్"లో భారతప్రభుత్వం వివరాలు తెలియజేసింది. అంతకు ముందు ఒక గుర్తుటన జరిగినందువల్ల ఈ వివరణను చేసింది. చైనా అధికారులు ఈ సరిహద్దును ఖాతరు చెయ్యక గతి తప్పి లడఖ్ నెలలుగా పెద్దపెట్టున తమ దళాలను పంపారు.

ఈ ప్రాంతంలో భారతప్రభుత్వానికి సేనలు లేవు. భారత పోలీసు బృందంలో గస్తీ తిరుగుతున్నవి. గత అనేక సంవత్సరాలలో వారిని ఆక్షేపించిన వారేలేరు" అని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

బుధవారమే వార్తలు చేరినవట

చాంగ్ చెన్మోలోయలో చైనావారి దురాక్రమణ గురించి అక్టోబర్ 21 వ తేదీనే (దురాక్రమణ జరిగిన రోజు నే) భారత ప్రభుత్వానికి వార్త చేరింది. అయితే అతి తీవ్రపరిణామాలు సంభవించవచ్చు కాబట్టి చైనా ప్రభుత్వంతో ప్రస్తావించి మంచు పూర్తివివరాలు రావాలని ప్రభుత్వంవారు ఇన్నిరోజులూ నిరీక్షించారు. ఈలోగా 22 వ తేదీనే చైనాప్రభుత్వం ఒక నివేదిక పంపడం భారత ప్రభుత్వంవారిని ఆశ్చర్యచకితులను చేసివేసింది. అందులో చైనావారి కథనం భారత ప్రభుత్వానికి తెలియవచ్చిన కథకు సత్యాలకు అనుగుణంగా లేదు. అంతేకాక మనకు చేరిన సమాచారం ఏమాత్రంనిజంకాదని చైనా బుకాయించింది.

భారత బృందమే చైనాప్రాంతంపై దురాక్రమణ జరిపింది, ఎవ్వరూ రెచ్చగొటకుండానే భారతీయులు దురాక్రమణకు ఒడిగట్టు కొన్నారని చైనా తన నివేదికలో పేర్కొన్నది. ఈ వాదనను భారత్ త్రోసిపుచ్చి, అరెస్టు చేసిన భారతీయులను విడుదల చెయ్యవలసిందిగా చైనాను భారత ప్రభుత్వం కోరినట్లు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

భారత్ హెచ్చరిక

చైనా దళాలను భారత భూభాగం నుంచి ఉపసంహరించి వలెనని, ఇకముందు ఇట్టి అక్రమ ప్రవేశాన్ని అరికట్టాలని, భారతీయులపై చెయ్యి చేసుకోగాదని చైనా అధికారులకు భారత ప్రభుత్వం తెలియజేసింది కూడా. తమకు కలిగిన నష్టం వివరాలు తెలియగానే పరిహారం కోరే హక్కు తమకు కలదని స్పష్టం చేసింది కూడా.

చైనా దళాలు కొల్పులు జరపడం, అతి తీవ్రమైన విషయమని, ఉభయ దేశాల మధ్య స్నేహసౌహార్దాన్ని దృఢతరం చేసే ప్రయత్నానికైనా యిది తీవ్రవిఘాతమని అధికారవర్గాలు అభిప్రాయ పడుతున్నవి.

నెహ్రూ వివరణ

నేటి సాయంకాలం భారత మంత్రివర్గ సమావేశం జరిగినప్పుడు చాంగ్ చెన్మో లోయ పరిస్థితిని ప్రధాని నెహ్రూ వివరించారు. చైనా దళాలు అధిక బలంతో భారత సరిహద్దులకు వచ్చి దురాక్రమణ జరిపిన రీతిని పరిశీలించారు.

భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రస్తుతం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశాలను ప్రధాని చూస్తూ వుంటారు.

భారత్‌తో సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడం తమ అభిమతంగా చైనా ఇంతవరకు చెబుతున్నది. వచ్చిన అబద్ధమని చెన్మోలోయ సంఘటనలు తేల్చివేసినట్లు అధికార వర్గాలు భావిస్తున్నవి. భారత్ పై దురాక్రమణ జరిపేదిశమే తమకు లేదని సరిహద్దు వివాదం శాంతియుతి పరిష్కారం కోసం తాము తమతమ హామీలాడుతున్నామని ఇటవల పెకింగ్ వచ్చిన ఆసియా ప్రముఖులకు చైనా చెప్పిన కబుర్లు పచ్చిమోసమని, వాటికి విలువివ్వరాదని కూడా అధికారవర్గాల అభిప్రాయపడుతున్నవి.

చైనా చర్యవల్ల తీవ్ర ప్రమాదం

బైటకు కదలమని కృష్ణమీనన్ హెచ్చరిక

ఐక్యరాజ్య సమితి (న్యూయార్కు), అక్టోబరు 23: చైనావారు కొల్పులు జరిపిన కొంగ్ కమను సమీప ప్రాంతంలోగడ చైనావారు దురాక్రమణ జరిపిన ప్రాంతాలకంటే ప్రమాదానికి తావు మివనని భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పేర్కొన్నారు.

తన గౌరవార్థం జరిగిన ఒక విందులో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ "భారతభూభాగం నుంచి చైనా వైదొలగితప్పదు. చైనాదళాలు కొల్పులు జరపడం తీవ్ర సంఘటనగా భారతప్రభుత్వం పరిగణించగలదు" అని అన్నారు.

చాంగ్ చెన్మాలోయలో చైనావారు దురాక్రమణ జరిపినటు వెలువడిన వార్తలను శ్రీ కృష్ణమీనన్‌కు చూపగా ఆయన యిలా అన్నారు:

మా సరిహద్దులో మరొక భాగంలో దుర్ఘటనలు జరిగినట్లు వార్తలు చేరినవి. ఇవికనక నిజమయితే ప్రమాదభరిత ప్రాంతంలో కొల్పులు జరిగినట్లు భావించవలసి వుంటుంది. ప్రస్తుత సంఘర్షణ జరిగిన ప్రాంతం జనవివాసం లేనట్టిది కాదు.

"అక్కడ పరిపాలన [illegible] వున్నవి. అటువంటి ప్రాంతాలపై దురాక్రమణ జరిగితే మేము తీవ్రవైఖరి అవలంబించక తప్పదు. మాభూభాగంనుంచి చైనావారు వెళిపోక తప్పదు."

భారత సరిహద్దులపై చైనా దురాక్రమణ జరుపుతున్నప్పటికీ ఐక్యరాజ్యసమితిలో చైనాను చేర్చుకోవాలని భారత్ ఎందుకు కోరుతున్నదని ఒకరు ప్రశ్నించగా చైనావారికి మేమంటే ప్రీతి. మాకు చైనావారంటే ప్రీతి అన్న లెక్కపై చైనాకు సభ్యత్వం నివ్వాలని మేము వాదించడం లేదు. ప్రపంచం మొత్తానికి సంబంధించిన కొన్ని విషయనిర్వహణకు సమితిలో చైనా వుండతీరాలి. ఉదాహరణకు చైనా సమితిలో లేనిచో నిరాయుధీకరణపై ఒప్పందం పాడవుతుంది" అని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

భారత్‌పై దురాక్రమణకు సంబంధించినంతవరకు ఒక్క విషయం స్పష్టం చెయ్యాలంటూ భారతదేశంలో ఏభాగాన్నీ మరెక్కడికీ తన ఆక్రమణ క్రిందవుంచుకొనడానికి అవకాశమిచ్చే లేదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

భారత్, చైనా అధినేతలసభ

భారత్ చైనాల అధినేతలసభ అనతి కాలంలో జరిగే అవకాశంకలదా? అని ప్రశ్నించగా అది అవసరమయ్యే పక్షంలో జరుగవచ్చునని చెప్పారు. అయితే ప్రతి పిడుగుకూ దయ్యానికీ ఒకేమంత్రం జేరుజాలదన్నారు.

ఇజ్రాయల్‌తో దౌత్య సంబంధాలు ఎందుకు వుండుకోలేదు? అని ఒకరు ప్రశ్నించగా "మాకూ ఇజ్రాయల్‌కు మధ్య వైరమేమీలేదు. కాని ఇప్పుడు దౌత్యసంబంధాలు పెట్టుకొంటే ప్రయోజనమేమీ లేదు. ఇజ్రాయల్ లో సంబంధాలు మాకు ప్రయోజనకరమైనా పశ్చిమఆసియాలో ఉద్రిక్తతను అనితగ్గించవు" అని భారత రక్షణమంత్రి సమాధానం చెప్పారు.

పెట్రోలియం వస్తువుల ధరల తగ్గింపుకు యత్నం

నూనె కంపెనీలతో ప్రభుత్వ ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 23: మన దేశంలో అమ్మకమయే ముఖ్యమయిన పెట్రోలియం వస్తువుల ధరలు ఇంకా తగ్గించే విషయంలో భారత ప్రభుత్వమూ, బర్మాషెల్, కాల్‌టెక్స్, స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీలూ కొత్తగా ఒక ఒప్పందం చేసుకొన్నాయి

విగాడు చేసుకున్న ఒప్పందం ప్రకారం తగ్గిన 10 కోట్ల రూపాయలు కాక పాలీనా మరో 4 కోట్ల రూపాయల మేరకు ధరలు తగ్గించటానికి ఈ ఒప్పందం ద్వారా ఒప్పుకోబడిందని కనులు, చమురు మంత్రి శ్రీ కె. డి. మాలవ్య ఇవాళ తెలియచేశారు. ఈ ఒప్పందం 1961 మార్చి 31 వరకూ అమలులో వుంటుంది.

ఇది కాక, ఇంకొక అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం పాలీనా మరో 4 కోట్ల మేరకు ధరలు తగ్గించబడతాయని మంత్రి అన్నారు. ఈ తగ్గింపు ఈ వస్తువుల దిగుమతి ఖర్చులు తగ్గించడంవల్ల జరుగుతోంది. ఈ ఖర్చులు పెరగడం, తరగటం ఫండెడ నే ఊహపై ఈ తగ్గింపు ఒప్పుకోబడింది.

ఏతావతా పాలీనా 19 కోట్ల రూపాయల మేరకు పెట్రోలియం వస్తువుల ధరలు తగ్గుతాయి అయితే ఈ తగ్గింపు ఫలితం వాడకందారుకు ఏమీ వుండదు.

భారత్‌పై దాడిప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

నీతిలోకాక ఉభయులు సమైక్యంగా వుండి తీరాలనేది భారత, పాకిస్తానులు తప్పని పరిగా గుర్తించితీరాలి. ఈ వాస్తవికతను అంగీకరించడం విజ్ఞత కాగలదు." అని కూడా పాకిస్తాన్ అధ్యక్షుడు అన్నారు.

టిబెట్ వ్యవహారంపై ఐక్యరాజ్యసమితి చర్చలో కొమింటాంగ్ చైనా ప్రతినిధి డాక్టర్ టింగ్ ఫూసియాంగ్ మాటాడుతూ టిబెట్‌లో జరుగుతున్న రహదార్ల నిర్మాణాన్ని గురించి ప్రపంచ ప్రజలు పూర్తి వివరాలు తెలుసుకోవడం అవసరమన్నారు: ఈ రహదార్ల నిర్మాణానికి ఆర్థికమైన కారణాలు లేవని, అక్కడి ప్రయోజనం చేసి వారుగాని. రవాణాజరిగే సరకులుగాని హెచ్చుగా లేవని కేవలం యుద్ధతంత్రం దృష్ట్యా నే వాని నిర్మాణం జరుగుతున్నదంటూ ఇలా చెప్పాడు.

"పింకియాంగ్ - టిబెట్ రహదారి నుంచి గర్టాక్ -పులాసుంగ్ రహదారిని పాడిగించారు. అది అలా పోయి నేపాల్ వాయవ్య సరిహద్దును అంగుళంటుతున్నది. లాసా-యాటుంగ్ రహదారి కూడా, భారత ప్రభుత్వం రక్షణలోవున్న భూటాన్, సిక్కిం సరిహద్దులను చేరుతున్నది. ఈవిధంగా రహదార్ల అభివృద్ధితో పాటు, వాని మీద ఆయుధాలు కూడా మంగుకు వస్తున్నవి. ఈవిధంగా చరిత్రలో ప్రప్రథమంగా టిబెట్‌లో ఏర్పడిన ఒకశక్తి హిమాలయాలకు ఆవలవున్న దేశాలకు ప్రమాదం తెచ్చిపెడుతున్నది".

ఏలూరు పురపాలకసంఘ అధ్యక్షపదవి

ఏలూరు, అక్టోబరు 22: ఏలూరు పురపాలకసంఘాధ్యక్షులుగా ఎన్నుకొనబడిన శ్రీ దామరాజు వెంకట్రావు గారు, తాము కమ్యూనిష్టు పార్టీ అభ్యర్థిగా పురపాలకసంఘాధ్యక్షుడ పదవికి ఎన్నికైనట్లు ప్రకటించుట పరిధానని, తాను స్వతంత్ర అభ్యర్థినని, పార్టీ పక్షమున, యితర కమ్యూనిస్టు సభ్యుల బలముతో ఎన్నుకొనబడితిని తెల్పుచున్నారు. (ఏలూరు పురపాలక సంఘములో కమ్యూనిస్టు పార్టీ తరపున ఎన్నుకొనబడిన 12 మంది సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ తమను బహిష్కరించినట్లు ప్రకటించుకొనిన స్వతంత్రసభ్యులు నలుగురు స్వతంత్రులుగా పాటీలేకుండా ఎన్నుకొనబడిన ఒకరు మొత్తం 17 మంది సభ్యులు శ్రీ వెంకట్రావుగారిని బలపర్చినారు.)

(స్వ. వి.)

65 జనవరి 26 తర్వాత ఇంగ్లీషు స్థానంలో హిందీ అధికారభాష

కేంద్రమంత్రి శ్రీ దాతార్ ప్రకటన

త్రివేండ్రమ్, అక్టోబరు 23: కేంద్ర ప్రభుత్వము, అంతరరాష్ట్ర ప్రభుత్వాల ఉత్తరప్రత్యుత్తరాలు సంబంధించినంతమట్టుకు 1965 జనవరి 26 వ తేదీ తరువాత ఇంగ్లీషు స్థానంలో హిందీ ప్రధాన అధికారభాషగా ఉంటుందని కేంద్ర మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు ఇక్కడి ప్రకటించారు.

ఈ సందర్భంలో భారతప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తుందని కూడా ఆయన చెప్పారు.

ఆధునిక విజ్ఞాన సముపార్జనానికి ఎత్తైన పర్వత ప్రాంతాలని పంపిణీ రంలో చాలా భాగం అని వాడ యోగ్యంగా ఉండవనీ వీరన్నారు. ఆ ప్రాంతంలో సరిహద్దు నిర్ణయం అంతకష్టమైన పని కాదంటూ, ఉభయత్రా సుహృద్భావం ఉన్నట్లయితే ఆ పనిని సులభంగా ముగించవచ్చునని పాకిస్తాన్ అధ్యక్షుడు విశదం చేశారు.

ఈ సరిహద్దు పరిష్కారానికి నివేదనా మార్గం ఒక్కటే శాంతియుతమైన పద్ధతిగా చైనాను గుర్తిస్తుందని ఆశిస్తున్నట్లు జనరల్ అయూబ్ వ్యక్తం చేశారు.

ఆఫ్ఘనిస్తాన్ పౌరులుగా వ్యవహరించే పద్ధతులు నేర్చుకోవాలని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చెప్పారు.

పాకిస్తాన్ ఏర్పడ్డాక లగాయతు దేశం శ్రేయస్సుకు వ్యతిరేకంగా పని చేయవలసినదిగా సరిహద్దు ప్రజలను పురిగొల్పటానికి ఆఫ్ఘనిస్తాన్ చేయవలసిన పని అంతా చేస్తున్నదన్నారు.

అయితే ఆఫన్ 'విధ్వంసకాండ' నుంచి తన భూభాగాన్ని కాపాడుకోటానికి కావలసిన శక్తి యుక్తులు, గుండె నిబ్బరము పాకిస్తాన్‌కు ఉన్నవని జనరల్ అయూబ్ స్పష్టం చేశారు.

అబద్ధాలుకనిపెట్టే యంత్రం

మద్రాసు, అక్టోబరు 23: మద్రాసు పోలీసు వాడకంలోనం 'అబద్ధాలు కనిపెట్టే' యంత్రాన్ని ఖరీదు చేయవలసినదిగా మద్రాసు ప్రభుత్వం రు 9000 లు మంజూరు చేశారు.

ప్రస్తుతం ఇల్లాంటి పరికరం ఒకటి మద్రాసు విశ్వవిద్యాలయం మానసికశాస్త్ర విభాగంలో వుంది. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు కార్యాలయంవారు ఈ యంత్రాన్ని ఉపయోగించి చూస్తారు.

ఈ యంత్రాన్ని అమెరికా నుండి తెప్పిస్తామని పోలీసు కమిషనరు శ్రీ మహాదేవన్ తెలియజేశారు. సేరస్సుడిని ప్రశ్నలు వేసినప్పుడు నిజంగా సేరస్సుడైనవాడు ఈ యంత్రప్రభావమునకు గురియై ఆ ప్రభావం యంత్రంద్వారా సమోగుయ్యే నాడి, చర్మము, శరీర లక్షణాలవలన వ్యక్తమవుతుంది. అమెరికా ఇంగ్లండులలో ఈ యంత్రాలు వాడకంలో వున్నాయి.

విశాఖ రేవులో కార్మికుల సమ్మె

విశాఖపట్నం, అక్టోబరు 23: విశాఖపట్నం రేవులో పనులలో పనుకు ఎక్కించే కార్మికులు 600 మంది ఖుద్దవాంసంనుంచి సమ్మె చేస్తున్నారు. ఇంకా ఎక్కువ పని చూపించవలసిందిగా వారు అధికారులను అడుగుతున్నారు. పనిలోకి రావలిసే వారిని రానివ్వడం లేదట. ఇటువంటి సమ్మెను నివారించే యేర్పాట్లు జరిపించవలసినదిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తంతి విజ్ఞప్తులు వెళ్ళినవి.

(స్వ. వి.)

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

పెదనందిపాడు, అక్టోబరు 21: కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, శ్రీ లావు వెంకయ్య చౌదరి తమపార్టీ సభ్యత్వానికి రాజీనామా నిచ్చారు. ఈ విషయం వారి స్వయంగా ప్రకటిస్తున్నారు.

8 నెలల్లో చిత్తూరుజిల్లాలో 30 హత్యలు

హైదరాబాద్, అక్టోబరు 28: ఈ సంవత్సరం జనవరి 1 నుంచి ఆగస్టు 31 వరకుఎనిమిది నెలల్లో నెల్లూరు జిల్లాలో 18 హత్యలు జరిగాయి. ఇందులో 12 గురుపురుషులు 7 గురు స్త్రీలువున్నారు. ఇదే కాలంలో 20 మంది మొగవారు 51 మంది స్త్రీలు మొత్తం 71 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఇల్లాగే చిత్తూరు జిల్లాలో 8 నెలల్లో 28 గురు పురుషులు 7 గురు స్త్రీల హత్యలు జరిగింది. 68 గురు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇందులో 86 మంది పురుషులు, 28 మంది స్త్రీలు వున్నారు.

తాడిపత్రి పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక

తాడిపత్రి, అక్టోబరు 21: స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులుగా శ్రీ పి. రంగారెడ్డి పోటీలేకుండా ఎన్నికైనారు. కార్యక్రమానికి అనంతపురం సబ్. డి. ఓ. శ్రీయస్. భాజా మహబూబ్ హుసేన్ అధ్యక్షత వహించారు. ఎన్నిక తరువాత పురపాలక సిబ్బంది అధ్యక్షులవారికి అల్పాహారవిందు గావించారు.

లేఖలు

భద్రాద్రి రాముని ఆభరణాలు పాతవి కరిగించగూడదు

అయ్యా, భద్రాచలంనుండి మీ విలేఖరి పంపిన భద్రాద్రి రాముని ఆభరణాలను గురించిన సమాచారము యీ నెల 17 [illegible] మీ పత్రికలో [illegible] మంపబడిన ధర్మకర్త గారు-పూర్వము భక్త శిరోమణి శ్రీ రామదాసు చేయించిన చింతాకుపతకం వగైరా పాత ఆభరణాలు. తరువాతి భక్తులు పరుర్పిస్తూ వచ్చిన ఆభరణాలు నేటి అలంకరణకు (నేటి ఫ్యాషన్) అనుగుణంగా లేవు గాన వాటిని కరిగించి కొత్త ఆభరణములు - నేటి ఫ్యాషన్ ప్రకారం-చేయించి తలపెట్టినట్లు తెలుస్తున్నది.

చింతాకు పతకం ప్రస్తుతం వెల ప్రకారం 15 వందల రూపాయిలకు మించదనియు, కాని శ్రీ రామదాసు జెయిలులోఉండి- "పీతమ్మకు చెయిస్తి చింతాకు పతకం- ఆ పతకమునకు పట్టెడ పసిడి వరహాలు రామచంద్రా-" అని గానం చేసినవారుగదా! అని ధర్మకర్త గారికి సందేహం - ఇంకు రామదాసు గారి భక్తి ప్రధానంగాని-ఆ ఆభరణం నిజంగా పదివేల వరహాలు చేస్తుందా అని విలువ కట్టుటకు తావు లేదు- అయినా యిప్పటి కంట్రాక్టరులవలె అప్పటి స్వర్ణకారులుగూడ శ్రీ రామదాసునుండి 10 వేల వరహాలు కాజేసి మ్యా కమీషను కొట్టివారేమో! శ్రీరామదాసు భక్తుడుగాని ఆభరణములు చేసినవారందరు భక్తులు, త్యాగులు కాకుగదా!

కనుక భక్తులు చేయించిన ఆభరణములు ముఖ్యముగా శ్రీ రామదాసు చేయించారని చెప్పబడే ఆభరణాలు- పాతవైనాసరే ఆలంకరణకు ఉపయోగపడకపోయినాసరే కరిగించి కొత్తవి చేయించితగదని మనవిచేసుకుంటున్నా. శ్రీరామచంద్రుని దర్శించి, ఆ ఆభరణములు చూచి భక్తులు శ్రీ రామదాసును స్మరించి భక్తిపారవశ్యమునుపొందుదురు. ఆ ఆభరణములలో భక్తి-త్యాగము ఇమిడివున్నవి. దర్శకులలో భక్తిని త్యాగము ఉద్దీపనము చేయగలవు. అటి పరిత్ర ఆభరణములను కరిగించిన భక్తులు నిరాశ చెందుదురు. కొత్తగా చేయించే ఆభరణములకు ఆ ప్రాధాన్యము రాదు. కనుక ఆ పాత ఆభరణములను కరిగించవలదని ప్రార్థన. భక్తులు కొత్త ఆభరణములు చేయించి ఇవ్వవలసిన ఇవ్వరచ్చును. కాని పాతవి-ముఖ్యంగా

ఆంధ్ర పత్రిక
సారస్వతానుబంధం

1959 సం॥ అక్టోబరు 25-వ తేదీ ఆదివారం

శ్రీ రి నంతి.

తోలుబొమ్మలాట

శ్రీ

ఎం. వి. రమణమూర్తి

'తోలుబొమ్మలాట' కళకు భారత ప్రభుత్వపు వైజ్ఞానిక పరిశోధకులు

ఉత్తర హిందూస్థానంలో 'కఠ్‌పుత్లీ' (కొయ్యబొమ్మ) ఆటలు, దక్షిణ భారతంలో సుదీర్ఘపు బొమ్మలాటలకు మరలే-ఆంధ్రదేశంలో 'తోలుబొమ్మలాటలు' (చర్మనాటకములు) అతి ప్రాచీన గ్రామ్య వినోదాలు - సాంస్కృతి ప్రతిబింబాలు - చారిత్రిక నిదర్శనాలు.

క్రీస్తుపూర్వ మూడో శతాబ్దంలో మళ్ళీమళ్ళీ ఆంధ్రదేశాన్ని పాలించి యుగళ రలనిపించుకున్న శాతవాహనుల కాలంనాటికి ఆంధ్ర సంస్కృతీ సాంప్రదాయాలు వెల్లివిరిసే యీ జానపద కళలు 'తోలుబొమ్మలాటలు' (Leather Puppet Show) మంచి ప్రసిద్ధిలో ఉన్నాయి. విజ్ఞాన రంగంలో దినదినాభివృద్ధి పొందుతున్న మానవుని నేటి ప్రసిద్ధ కళ 'సినిమా'పై మూకిక యీ తోలుబొమ్మలాటే. పాశ్చాత్య దేశాలలో యీనాడు మంచి ప్రాబల్యంలో వున్న 'ఛాయా నాటక' ప్రదర్శనాలకు కూడా నాంది తోలుబొమ్మలాటే.

అసలు భారతీయుల ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసింది గూడా తోలుబొమ్మలాటలే. మనదేశం నుండి వలసపోయిన తెలుగువారు జావా, సుమత్రా, బోర్నియో, బలి, సయాం, కంబోడియా, తూర్పు బర్మా మొదలైన దేశాలలో ఆంధ్రుల కళా విశిష్టతను వ్యాపింపజేశారు. ఈనాటికీ వినోద విజ్ఞానదాయకమైన ఈ కళ అక్కడ మంచి ప్రచారంలో వుంది. జావా తోలుబొమ్మలు రామాయణ, మహాభారత గాథలను ప్రదర్శించుటలో వున్నవారు కూడా వున్నారు. బర్మా కాలంలో ఆటలు వేయడం కష్టం. కనుక వున్నవారు ఆ సమయానికి ఇలు చేరుకుంటారు. మిగిలినవారికి ఏ సత్రం అయినా ఒకటే. ఏ దేవాలయం అయినా ఒకటే. వర్షాలు లేనికాలంలో మాత్రమే తిరుగుతూ ప్రదర్శనలిస్తారు.

కళాకారులు

తోలుబొమ్మలను ప్రదర్శించే కళాకారులు ఒకజాతి వారైయున్నారు. వీరు సహజంగా పిల్లి తెగవారు. వీరిని బొందిలీలు-బొందిలీ క్షత్రియులు - బొందిలీ కాపులు - అని కూడా అంటారు. వీరు మరాఠీ దేశము నుండి తరలి వచ్చి తరతరాలనుండి తెలుగు వారి ఆశ్రయం క్రింద పెరిగి తెలుగు వారిలో ఐక్యమై తెలుగు వారిచే భ్రాత్రి పింపబడి తెలుగుదేశంలో స్థిరపడ్డారు. ఈ వృత్తిలో ఒకప్పుడు వీరు మంచి ధనాన్ని కీర్తిని ఆర్జించారు. వీరి మొదటి నివాసం బళ్లారి జిల్లాలోని 'బొమ్మలాట పల్లి' పేరే చెబుతుంది పూర్వపరిధో!

ఇప్పుడు మన ఆంధ్రదేశంలో ఇంచుమించు అన్ని జిల్లాలలోను ఒక్కొక్క ప్రాంతంలో ఎక్కువగా వున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కువగా కాకినాడకు మూడు మైళ్ళలో వున్న 'మాధవపట్నం' గ్రామంలో వున్నారు.

భార్యాసమేతుండై స్త్రీ పురుషులను యీ వృత్తిలో "బంగెపెట్టి" (బృందనాయకుడు) నడిపిస్తాడు. ఈ జాతివారిలో ప్రత్యేకత వుంది పుట్టుకతోనే కిమ్మగా ఏడుస్తూ పుడతారు బిడ్డలు. పుట్టుకతోనే కళాకారులుగా పుడతారని చెప్పవచ్చు. వీరు పరిగే ప్రపంచమే కళాస్థలము ప్రపంచము. 'కళ'నే వారి జీవితము. కళాకారులుగనే మరణిస్తారు. వీరిలో కొంతమందికి తమకు పరిజ్ఞానం వుంటుంది

KIDDIES LOVE IT !

ఓరియంట్ కన్‌డెన్స్‌డ్ మిల్క్

రుచికరము

జీర్ణకరము

ఆహ్లాదకరము

ORIENT
COWBOY
CONDENSED MILK

Mg. Agents:-
ROSE DAIRY FARM, AHMEDABAD.

హి ... రేడియో



5 వాల్వులు, 8 బ్యాండ్లు, ఎసి/డిసి
యుడన్ కాబినట్

రు. 185/-

ఆంధ్రప్రదేశ్, మైసూరు స్టేటు,
మద్రాసు నిటి డిస్ట్రిబ్యూటర్లు.

రేవతి రేడియోస్
121, చెన్నాబజారు, మద్రాసు-1.
ఏజంట్లు లేచోట ఏజంట్లు కావలెను.

ప్రత్యేక సిద్ధౌషధ చికిత్స

ఉబ్బసము, కడుపులో పుండు, నొప్పి మధుమేహములకు ఆప్పత్రి. చాలా కాలముగా నియమకొని వ్యాధులు 4 వారములలో తప్పక నయమొనర్పబడును. డా॥ పి. భీమరావును స్వయముగా సంప్రదించండి. ప్రతిసోమ నేది 1 నుండి 20 వరకు హైదరాబాదు హామ్మత్ గంజి వెనుక సుల్తాన్ బజారు. తేది 21 నుండి 30 వరకు బ్రాంచి - గుంటూరు - ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు.

వారఫలాలు

1959 అక్టోబరు 25 న నేదీ
మొదలు 31న తేదీవరకు

గ్రహస్థితి

రవి కుజులు (తుల) బుధ-శుక్రులు (వృశ్చికం) శుక్రుడు (సింహం) శని (మీనం) రాహువు (కన్య) చంద్రుడు (కర్క-సింహ-కన్య-తులల్లో)

గ్రహరాశ్యంతర యోగములు

25 న కుజ శుక్ర 26 రవి-శని (తులకు కాదశం) 30 రవి కుజ రవి కాన్యున్ 5 31 కుజ కాన్యున్ (యుతి)

వ్యాపార భవిష్యం
(Market Forecast)

ప్రతి, నూలూ, వస్త్రాలు

28 వరకు బాయి దా ప్రతి శేజీ-నూలూ-వస్త్రాలూ నిలకడ 29, 30, 31 ల్లో అస్థిరం.

వెండి-బంగారాలు

వెండి క్రమేణా హెచ్చును బంగారులో నిలకడలో మందం. కొని అమ్ము వారికి అవకాశం.

వితనములు (ఆముదాలూ-వేరుశెనగలూ)

28 వరకు తాత్కాలిక మందం. మార్కెటును గమనించి వుండడం అవసరం.

వాటాలు
(Stocks & shares)

29 వరకు మందం 30, 31 అభివృద్ధి

రైతులకు

27 తేది అన్నివిధ ప్రయత్నములూ ముఖ్యంగా ఎరువులు దుక్కులకూ అనుకూలం.

సుముహూర్తములు

25 తేదీ ఉదయం 8 గం 25 ని లకు పుష్యమీ యుక్త వృశ్చిక లగ్నమున వ్యాపార రంభములకు-ఉద్యోగ నియమకు-గాజులు పెట్టించుటకు శుభం.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)

ఈ వారంలో బుధ-శుక్రులు అనుకూలంగు. 28 వరకు మీ ప్రయత్నాలు తొందరగా ఫలితాలలో కూడివుంటవి. ఆరోగ్యంకూడా తిన్నగా వుండగు. త్రిప్పట ఎక్కువగా ఉంటుంగ. మీగు ఎంతో మానంగా కొలం గడిపి తిలచుకొన్నా పరిస్థితులు కలహ ప్రసంగములకు లుగుతవి. ధర్మ - పుణ్యకార్యములయందు శ్రద్ధ హెచ్చుతుంది. శుభ సంకల్పాలు చేస్తారు. 29 ఉదయంనుండి మీ ప్రయత్నాలలో అనుకూల మార్పులూ ఫలితం ఏర్పడుతవి.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి-కుజ-గురు-శుక్రులు అనుకూలుగు. అన్నివిధాలా యోగకాలం. ప్రయత్నాలు అత్యంత ప్రయత్నాహదాయకంగా వుంటవి. అధమ శనిచారం కొంత ఆలస్యానికి-ఆటంకాలకు కారణం కావచ్చు. బంధుసహాయం సంఘంలో ప్రతిష్ఠ కార్యదక్షత-సమయజ్ఞత-శక్తియుక్తం-శుభ పుణ్యకార్యాలలో నిర్ణయం-మానసిక విశ్రాంతి పొందగల రోజులవి. 27-26-31 ల్లో మీగు తలపెట్టి సాధించలేనదేమీ యుండదు వస్తువులూ, వస్త్రాలు, వాహనాలూ కొంటారు. విందు వినోదాలు-మిత్రుల వల్ల ఆనందం గలుగుతుంది.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ - శుక్రులు అనుకూలుగు. మీ రాశ్యధిపతి బుధ శుభ రాశి చలనం వ్యాపారం-పెట్టుబడుల్లో కొంత రక్షణను కలిగించినా యితర అన్ని ప్రయత్నాలలోనూ అత్యంత జాగ్రత్త చూపవలసి వుంటుంది. కీడ్లల శుభ పుణ్యకార్యాల విషయమై ఆలోచనలుజగుపుతారు. వాగ్వాదాలూ-పొరపాట్లూ-అపసత్యం - బద్ధకం - అపజయం - అశాంతి కలిగే రోజులివి. 27-28 ల్లో ప్రయత్నాలు కొంత మేలుగా వుంటవి.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో గురు-శుక్ర-శనులు అనుకూలుగు. మిత్రసహయోగ కాలం. కుటుంబమున అనారోగ్యములూ, మిత్రులతో వాగ్వాదం. పరపతికి ఆటంకం అలస్యం నుండి గునవి కలిగినప్పటికీ-గుగుగుపునకు శుభ పీఠిణ చేతి పనకల్పసిద్ధి బిడ్డలవల్ల ఆనందం-అకస్మాత్తు హోదా. పేరుప్రతిష్ఠలూ కలిగివుండును. 29-30 ల్లోని పరిస్థితులు ఎక్కువ ప్రయోజనం కలిగివుంటవి శుభవార్తలు వింటారు.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈవారంలో రవి-కుజ-బుధ-శుక్రులు అనుకూలుగు. ముఖ్యగ్రహబలం ఆర్థిక బలామణీ, మాటచెల్లుబడికి అవకాశం యిస్తుంది. ఉద్యోగంలో పైవారి అభిమానం, పరివారంతో పరపతి సంపాదించుకొంటారు. కుటుంబంలోనివారికి మీకూ ఆరోగ్యం కుదుటపడుతుంది. ఋణవిమోచన ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా వుంటవి. 27, 28 మిత్రులతో ఆనందం. 29, 30 వాగ్వాదం. 30 కార్యసాధన-వినోదం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త, 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. మీకూ మీ కుటుంబంలోని వారికీ ఆరోగ్యభంగం-ప్రయత్నాలలో ఆలస్యం - వ్యాపార వృత్తుల్లో పడలిక-అగ్రహం మొదగను లోపములు కలిగినను స్వశరీర సౌఖ్యం - మిత్రులతో ఆనందం-క్రిమవల్ల ద్రవ్యలాభం-సంఘ సహాయం కలిగియుండును. పైవయస్సు వారికి ఆధ్యాత్మికచింత కుగుగుకొంటుంది. 25, 26 ల్లోని ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా వుంటవి.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు - శుక్ర - శనులు అనుకూలుగు. మీ ప్రయత్నాలు మిశ్రమ ఫలం కలిగివుంటవి. అనుభవం-సమయజ్ఞతా మీ పంచే మేలుకలుగగు. ఆర్థిక-వృత్తి తొందరలూ - వ్యవహారములలో అసంతృప్తికరమైన మార్పులూ కలుగును. ముఖస్తుతి-దాంభికతా కలవారిని గమనించి దూరంగావుండడం అవసరం. ఇరుగుపొరుగు పరిస్థితులూ - ఉద్యోగం విశ్రాంతి నివ్వవు. సంఘ కార్యాలలో అత్యంత జాగరూకత కలిగివుండటంవల్ల మేలు కలుగుతుంది.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో గ్రహానుకూలత చాల తక్కువ. మీ లాభాధిపతి రాశిచలనం-వ్యాపారవృత్తుల్లో 26 నుండి కొంత అనుకూలత కలిగించినా పరిస్థితులు సంతృప్తి కలిగించేవిగా వుండవు. 42 పైవారు ఆరోగ్య విషయంలో అత్యంత జాగరూకత [illegible] వుంటుంది. అకస్మాత్తు వ్యతిరేక మార్పులు కలుగుతవి. పెట్టుబడులు మరల చేతికి అందుతవో లేదో మయంలో ఇంతకన్న మీ [illegible] ఏర్పడుతవి. [illegible] మీ [illegible] ఆరోగ్యం - ఆస్తంతృప్తి. [illegible] కలుగు. 29, 30 ల్లోని ప్రయత్నాలు కొంత మేలుగావుంటవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో రవి - కుజ - శుక్రులు అనుకూలుగు. పరిస్థితులు మిశ్రమయోగదాయకంగానే వుంటవి. ఆరంభంలో శ్రమ-ఆలస్యం అభివృద్ధి అకస్మాత్తుగా చిరకాలం అనుకూలతనిలిం కలుగుతుంది. భారీ పెట్టుబడులూ స్వాస్థ్యలేమీ విషయంలో చక్కగా ఆలోచించి వీలైనంత తక్కువ స్థాయిలో పూర్తిచేయడం మంచిది. దూరంలో వున్న ప్రియబంధుమిత్రుల నుండి కుశల వార్తలు వింటారు. 29, 30, 31 ల్లో మీ ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి-కుజ బుధ-శుక్రులు అనుకూలుగు. అన్ని విధాలా యోగకాలం యిది. పైగా సమయంలో సమర్థత చూసి కార్యసాధన పొందగల స్థితిపజ్ఞులు కూడా. లౌకికరంగంలో ప్రతికూలతలపై ఒక కన్ను వుంచి స్వప్రయోగాలు సాధించుకొనవలసి వుంటుంది. ఉద్యోగ వృత్తుల్లో అభివృద్ధి పెట్టుబడులూ-స్వాస్థ్యలేమీ వలన లాభం గడించకలుగుతారు. శుభపుణ్యకార్యాలలో నిర్ణయాలు ఏర్పడుతవి. 31 మీరు తలపెట్టి సాధించలేనిదేమీ వుండదు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ - శనులు అనుకూలుగు. 25 సాయంత్రం నుండి బుధ రాశిచలనం వ్యాపారవృత్తుల్లో కొంత అనుకూలతను కలిగించి విశ్రాంతి నిస్తుంది. 26 రాత్రినుండి ఆర్థికంగా విషమ సమస్యలు ఏర్పడి అనవసర భీతులకు లోనవుతారు. 50 పై వారికి ఆరోగ్యం సరిగా వుండదు. భారీ పెట్టుబడులూ స్వాస్థ్యలేమీ ప్రయత్నాలూ ఆపడం మంచిది. 24, 25 సంతృప్తి మాట మంచితనముచే కార్యాసుకూలత కుశలవార్తలు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో గురువు మాత్రం అనుకూలుడు మీ రాశ్యధిపతి చలనం అన్నివిధాలా రక్షణా భోగభాగ్య అనుభవము బంధుప్రీతి మొదలగునవి కలిగించినా కుటుంబంలో కొందరికి అనారోగ్యం-తిప్పట దూరప్రయాణములూ-మిత్రుల వల్ల అనాలోచనం-కొరగాని ఖర్చులూ మొదలగునవి కలిగించును. వస్తువాహనాలూ వస్త్రాలూ కొంటారు. 29 ఉదయం నుండి మీ ప్రయత్నాలలో కొంత జాగ్రత్త అవసరం. 27, 28 అస్వాస్థ్యకార్యనాశన, మిత్రులతో వివాద సంభాషణలూ, 31 [illegible] ఆరోగ్యం - ఆస్తంతృప్తి. [illegible] కలుగు. మిశ్రమయోగకాలం. కుటుంబమున అనారోగ్యములూ, మిత్రులతో వాగ్వాదం. పరపతికి ఆటంకం అలస్యం [illegible] కలిగినప్పటికీ-గుగుగుపునకు శుభ [illegible]

మహాభారతము

రచన: శ్రీ పి. గణపతి శాస్త్రి

అరణ్యపర్వము: తృతీయ ఖండము

గత ఆదివారం తరవాయి

అంతవరకు ఆ వృత్తాంతం మిక్కిలి శ్రద్ధా భక్తులతో ఆలకించిన యుధిష్ఠిరుడు 'గోమళి మునీంద్రా! భగీరథుడా విధంగా సముద్రం తిరిగి జల ప్రవాహాలతో నిండిందదాని కేమి పేరువు?' అని ప్రశ్నించాడు. ఆ సరపతి పంకజాక్షం రోమశుడీ విధంగా నివారించాడు.

ధర్మ నందనా! ప్రాచీన కాలంలో ఇక్ష్వాకు వంశంలో జన్మించిన సగర చక్రవర్తి హైహయ నృపతుల వందరిని జయించి ఏక ఛత్రాధిపత్యంతో భూతలం సమస్తము జేగీయమానంగా పరిపాలించాడు. వైదర్భి, శైబ్య అని ఆ పార్శ్వ భాముని కిరువురు భార్యల పేరులు. వారి కెంత కాలానికి సంతతి కలగలేదు. విసిగి వేసారి సగరు పార్శ్వభాము డా రాణులతో కలిసి కైలాసగిరి చేరుకొని సంతానంకోసం పార్వతీ పతి నుద్దేశించి ఘోరం తపశ్చర్య ప్రారంభించాడు. మరి కొంత కాలాని కా తీవ్ర దీక్ష కెంతో సంతోషించిన ముక్కంటి సగరుని సమక్షంలో సాక్షాత్కరించి వరం కోరుకోవలిసినదని అనుగ్రహించాడు.

'త్రిలోకేశ్వరా! నాపై కృప కలిగిన యెడల బహు పుత్ర భాగ్యం ప్రసాదించవలిసినది.' అని సగర ధరాపతి అంజలి ఘటించి వేడుకొన్నాడు.

హర దేవు డా పృథివీ పతి కీ తీరులో ఆ అభీష్టం కటాక్షించాడు:

"మహా రాజా! వైదర్భి దేవి కరవై వేల మంది కుమారు లుదయించగలరు. శైబ్య కొకే ఒక పుత్రు డుద్భవించగలడు! అయితే వైదర్భి వందను లందగు దుర్వార గర్వంతో మసిలించి ఏక కాలంలో యమలోకం చేరుకోగలరు. ఇక మిగిలిన శైబ్య కుమారు డొక్కడే నీ వంశం తామర తంపరగా అభివృద్ధి పొందించగలడు."

పర మేశ్వరు డంతలోనే అంతర్ధాను డయినాడు. 'అయ్యో! అరవై వేలమంది కుమారు లవతరించే మహాదృష్టం చేకూరినా వారి కెటువంటి ఘోరాపద తటస్థించబోతున్నది! నే నెంతటి దురదృష్ట వంతుడనో కదా!' అని మిక్కిలి కించపడి భార్యలతో కలిసి సగర పార్శ్వభాముడు స్వకీయ రాజధానికి తిరిలిపోయాడు. మరికొంత కాలాని కా వృథివీశ్వరుని రాణు లిద్దరు గర్భవతులై రాజ బాంధవుల హృదయా లానందసాగరంలో ఓలలాడించారు. నవమాసాలు నిండిన పిమ్మట శైబ్యాదేవి కొక తనూజు డుదయించాడు. అతనికే రసమం జసుడు. వైదర్భి దేవి గర్భవాసంలోనుండి పండజారిన ఒక సొరకాయ బయట పడింది. 'అంతటి పరమేశ్వరుడే అరవై వేలమంది తనూజు లుదయించగలరని వరం అనుగ్రహించి నప్పు డింతటి విడ్డూరాని కేమి కారణమో!' అని సగరుడెంతో సుఖనపడి అది దూరదూరంగా ఎక్కడో ఒకచోట పారవేయ వలిసినదని పరిచారకుల కాజ్ఞాపించాడు.

అంతలోనే ఆకాశవాణి ఆ ధరణీపతి కాదేశించింది:

"మహారాజా! నీకీ పామాపకృత్యం తగదు. ఆ కాయలోని విత్తనాలన్నింటి జాగరూకతతో వేయినిండించిన కుండలలో భద్రపరచ వలసినది. క్రమక్రమంగా వానినుండి అరవై వేలమంది మహా బల పరాక్రమవంతు లావిర్భవించగలరు! పరమశివుని ఆదేశ మిన్నాడు వ్యర్థం కాజేరదు."

సగరు డా దివ్యోపదేశం శిరసావహించాడు. ఆ పైన రెండు వేలకాలం గడిచిన పిమ్మట ఆ నేతికుండలలోనుండి అరవై వేలమంది కుమారు లుద్భవించారు. వారా కాళవిధులలోనయినా యధేచ్ఛగా సంచరించగల చతురులు. ముల్లోకాలలోను తమతో పోరాడగల వీరాధివీరులెవ్వరు ఉండబోరని గర్వించి ఆయా భువనాలపై దండెత్తి వీరవిహారం ప్రారంభించారు. దేవతలు, గరుడులు, గంధర్వులు, కింపురుషులు మొదలయిన వారి పనేక విధాల బాధించారు.

వా రా యాతన లనుభవించలేక దివ్య మునీశ్వరులతో కలిసి చతుర్ముఖుని చన్నిధికేగి మీరిక్కడి నుండి రక్షించవలసినది వేడుకొన్నారు. కపిలా సమేతుడు వారి నోదార్చి 'దీనికి మీరిక్కడి చింతించవలె! సగరసుతు లచిరకాలంలో నే భస్మరాసులై పశించగలరు! కన్నమిన్న కానక గర్వించిన వారి పశ్చర్యం కలకాలం నిలవబోదు.' అని అభయం ప్రసాదించాడు. ఆనాటినుండి సగర కుమారుల విహారాంతోపం వారాంతటు దిన మొక యాంగంగా నిరీక్షించాడు.

అనంతరం మరికొంత కాలానికి సగర చక్రవర్తి అశ్వమేధ క్రతు పుపక్రమించాడు. సగర తనూజు లా యాగ తురంగమం వెంటబడి భరణీతలంలో అంతట పర్యటించి ఆ యాగ పరపతుల నోడించి కానుక లెన్నెన్నో స్వీకరించారు. ఆ యజ్ఞాశ్వం క్రమక్రమంగా ముమ్మంగుకు సాగిపోయి అనేక దేశా లధిగమించి జలంలేని సముద్రగర్భంలో ప్రవేశించింది. అటుపిమ్మట మరి దాని జాడ కనుపడలేదు. సగరతనూజులు దానికోసం ఆ పరిసరంలో అంతట అన్వేషించారు. అయినా ప్రయోజనం కలగలేదు.

విసిగి వేసారి వా రంతట తమ రాజధానికి మరలిపోయి సగర నరేశ్వరుని కా వృత్తాంతం నివేదించారు. నేల పాలగు మూలల మరి ఒక మా రన్వేషించ వలసినదని ఆ చక్రవర్తి వారి కుపదేశించాడు. మరి కొంత కాలానికి వా రదే విధంగా విఫల మనోరథులై తిరిగి వచ్చి జనకునికి తాము పడ్డ పాటంతా విన్నవించుకొన్నారు. అయితే సగరు డొక్కసారిగా మండిపడి ఆ యజ్ఞాశ్వం దొరకే వంత పర్యంతము మరి మరలిరావలదని అతి కఠినంగా ఆజ్ఞాపించాడు!

సగరాత్మజులు తిరిగి ధరణీ తలంలో అంతట పర్యటిస్తూ జలంలేని కడలి అంతరంలోనికి చొచ్చుకొనిపోయి, పలుసలుతో, పొరలతో అట్టడుగుభాగంలో తివ్రతరం ప్రారంభించారు. సముద్రం లోలోపలి పంకరాశిలో తలదాచుకొన్న జలజంతువు లెన్నెన్నో వాని తాకిడితో తుత్తునియలై గభీర దీన స్వరాలతో అరుపులు పెట్టి మరణించాయి. ఆ ప్రకారంగా మరి కొంత మేర ముమ్మంగుకు సాగిపోయినపిమ్మట అల్లంతదూరంలో సాగరతీరంలో వాయవ్య దికలో వారి కొక మునీశ్వరుని ఆశ్రమం గోచరించింది. అది కపిల మహర్షి తపోవని. సగర తనయు లక్కడికి చేరుకొన్న తరువాత తిరిగి తమ అశ్వాన్వేషణ కుపక్రమించారు. ఎట్టకేల కొకచోట వారికా తురంగమం గోచరించింది.

కపిలుని కోపాగ్ని జ్వాలలో సగరసుతుల మృతి

సగర పుత్రు లమందానంద భరితులై తమలో తామీ తీయలో ఆలోచించుకొన్నారు:

"అశ్వమేధంలో యథావిధిగా అర్పవ లాచరించి పర్యటన కోసం విడిచి పెట్టిన మన హయ రత్నం అపహరించి నీ డెవడో ముక్కు మూసుకొని మౌని వలె తపిస్తున్నాడు!"

ఆపైన వా రా తపోనిధి పై పైనామాడక అహంకారా వేశంతో అనేక విధాల దుర్భాషలాడి పరాభవించారు. కపిలు డా అకారణ దూషణ ఘోరణి గమనించి, పట్టరాని క్రోధావేశంతో భగ్గుమని మండిపడి కెంపులై ప్రజ్వలిస్తున్న నేత్రాలతో వారిని పవలోకించాడు. మరు నిమేషంలోనే సగర వంశీయు లందరు భస్మీభూతులై నేలపై కూలిపోయారు! అనంతరం త్రిలోక సంచారి నారద మౌని ఆ దుస్సంఘటన యథాతథంగా సగర నరేశ్వరుని కెరిగించాడు. ఆ దుర్వార్త వినీవినగానే ఆ సార్వభౌముడు మొదలు నరికిన కదళీ తరువులవలె నేలపై కూలబడి పరిపరివిధాల దుఃఖించాడు.

మరి కొంతసేపటికి బాంధవుల ఓదార్పు మాటలతో ఒకింతుక శాంతించి పరమేశ్వరుని ఆదేశం ప్రకారమే తన కుమారుల కటువంటి దుర్మరణం సంభవించినదని భావించాడు. అనంతరం అసమంజసుని వందనుడు అంశుమంతుని తన సన్నిధికి పిలిపించి విషాద గద్గద వాగ్గోరణితో ఆదేశించాడు:

"నా యనా! అంశుమంతా! నా అరవై వేలమంది కుమారులు కపిల మహర్షి ఆగ్రహాగ్ని జ్వాలలో పడి భస్మీభూతులై నశించారు. ఇక నీ జనకు డసమంజసుడు పవిత్రతంనించి దుష్టాత్ముడై పౌరుల నెన్నెన్నో విధాల బాధించాడు. అనేకుల పవిపాపల నకస్మాత్తుగా చేజిక్కించుకొని గోలుగోలున ఆక్రోశిస్తున్నా విడిచిపెట్టక గొంతులు నులిమి నదీ ప్రవాహాలలోనికి విసిరి వేశాడు. ఆ దుర్భర్య లరికట్టలేక ప్రాణం విసిగి నే నసమంజసుని ఆయోధ్యా నగరికండి బహిష్కరింప వలిసినదని ఆజ్ఞాపించాను.

"లోకంలో అంతట ప్రసిద్ధిపొందిన ఈ ఇక్ష్వాకు వంశాని కిక నీవొక్కడవే శేషించావు! అరవై వేలమంది తనూజు లా విధంగా బూడిద పోసు లై నశించారు! ఆపైన తలపెట్టిన అశ్వమేధం అసమాప్తమై నా హృదయం వేయి విధాల విరిగిస్తున్నది! ఈ క్రతు విధి ప్రకారంగా నిలిచిపోయిన యెడల నా కీటుపై ఘోరం నరక గుర్తి తప్పదు! కనక యథావిధిగా ఈ యాగం నాచే నిర్వర్తింప జేయించవలిసినదని వేడుకొంటున్నాను."

పితామహుని ప్రార్థన మన్నించి అంశుమంతు డుత్తర క్షణంలోనే ప్రయాణమై క్రమక్రమంగా సగర తనూజుల మార్గం అనుసరించి అచిరకాలంలోనే కపిలమహాముని పుణీ తాశ్రమం సమీపించాడు. అల్లంత దూరంలో మధ్యందిన మార్తాండ దేవునివలె వెలుగుతున్న ఆ నియమశీలి పన్నిధికి పోయి సాష్టాంగ నమస్కృతి సమర్పించి అతి వినీత ధోరణితో దోసిలికట్టి నిలిచి స్తుతి పుష్పగుచ్ఛాలికి సమర్పించాడు. కపిలుడా శూరాగ్రణి ఆణకువ కెంతో ఆనందించి వరా లనుగ్రహిస్తున్నానని పలికి అది కోరుకోవలిసినదని ఆదేశించాడు. పితామహుని ఆజ్ఞాశ్వం కటాక్షించి తన పితృదేవతల కుత్తమ గతి కలిగించవలిసినదని అంశుమంతు డా కృపామూర్తి నర్థించాడు.

ఆ కోరిక కంగీకరించి యాగాశ్వం తిరిగి ఆ రాజనందనుని కప్పగించి కపిల తపస్వి ఆదరదృష్టితో హిత పుపదేశించాడు:

"అంశుమంతా! నీ మనోరథా లవశ్యం నెరవేరగలవు! భవదీయ పితృదేవతలు త్తమ లోకా లందుకోగలరు! ఇక నీ వివిధమై అలజడిపడ నక్కరలేదు! నీ పితామహుడు సగరచక్రవర్తి యథావిధిగా అశ్వమేధం నిర్వర్తించి స్వర్గోక నివాసభాగ్యం చూరగొనగలడు! నీ పౌత్రుడు భగీరథ నృపతి పృథివి కవతరింప జేసిన గంగా తరంగిణి సగర తనయుల భస్మసమూహాలపై ప్రవహించినంతలోనే వా రామరధామంలో ప్రవేశించగలరు! ఆపైన ఈ సముద్రం గంగానది నీటి వలు వలతో నిండి భూలోకవాసుల కపూర్వోల్లాసం కలిగించగలదు. మరి అలసించక తిరిలిస్తున్న నే ఋష్యశృంగముని పునీత హ్రదము. రోమ పాదుని దేశం తన పచ్చారిత్ర మహిమ వల్ల వర్ష ధారలలో ఓలలాడించిన మహనీయు డా ఋష్యశృంగుడు!"

ఋష్య శృంగ చరిత్ర

"పాండవాగ్రణి ఆ వృత్తాంతం ఆలకించి ఋష్యశృంగ చరిత్ర ఆపతీయ వలసినదని వేడుకొన్నాడు. రోమశుడామునీ ఆ మంగళ గాథ ఈ విధంగా వ్యాఖ్యానించాడు: ధర్మరాజా! ప్రాచీన కాలంలో కశ్యప మౌని తనూజుడు విభాండకుడు అప్రతిహత బ్రహ్మచర్య వ్రతంతో తీవ్ర తపో నియమం కొనసాగిస్తున్నాడు. ఆ తపస్వి ఒకనాడు తన ఆశ్రమాని కల్లంతదూరంలో సరోవరంలో స్నాన సంధ్యాదు లాచరిస్తున్న తరుణంలో అతిలోక లావణ్యవతి ఊర్వశి ఆ పరిసరంలో విహరించింది.

ఆ సౌందర్య ఖని నవలోకించినంతలోనే విభాండకునికి రేతస్కలనం సంభవించింది. దాహోపశాంతికోసం అక్కడికి వచ్చిన ఒక ఆడలేడి కొలని నీటిలో పడిన ఆ రేత స్సొక్క గుక్కలో కబళించి గర్భం ధరించింది. ఆ గర్భ వాసంలో నుండి మరి కొంతకాలాని కొక తేజోమూర్తి అవతరించాడు. అతడే ఋష్యశృంగ ముని. పుట్టినప్పటినుండి విభాండకు నొకని నే తక్క తదితర మానవుల నెవ్వరిని ఋష్యశృంగు డెన్నడు సందర్శించి ఉండలేదు. శిరస్సుపై సముద్భవించిన చిన్నారి కొమ్ములవల్లనే ఋష్యశృంగుని కా పే రేర్పడినది. ఆ ఆశ్రమమే గాని అతని కిక ఇతర ప్రపంచమే తెలియదు. క్రమక్రమంగా యుక్త వయస్కుడై జనకుని వలెనే ఆ మునినందను డేకాగ్ర తపో నియమం అవలంబించి ఆపైన బాహ్యప్రపంచ విషయమే విస్మరించాడు!

అదే తరుణంలో దశరథుని కాప్రమిత్రుడు రోమపాద మహీపతి అంగదేశం పరిపాలిస్తున్నాడు. ఒకప్పు డా నరపతి పురోహితుని కపచారం చేసి నందువల్ల ఆ దేశంలో ఎక్కడ ఒక్క వాన చినుకయినా పడలేదు! క్రమక్రమంగా అన్నపానాలకోసం ప్రజానీకం పరిపరివిధాల అలమటించింది. ఆ ఘోరాపద కెంతో దుఃఖించి రోమపాదు డొకనాడు మహీసురుల కత్యంత భక్తితో పూజ లాచరించి అనావృష్టి దోషం తుదముట్టించె మార్గ మేదో తెలియ జేయవలిసినదని వేడుకొన్నాడు. వారా వశిష్ఠుని కీతీరులో హితోపదేశం ప్రసాదించారు:

"మహారాజా! పురోహితుడు బ్రాహ్మణు లందరిలోను పరోన్నతుడు. అట్టివాని నెన్నడు అవమానించరాదు. ఆ తప్పిదం వల్లనే ధరణీ దేవతి లాగ్రహించి మరి మీ ప్రసక్తి విడిచిపెట్టి దూరదూరంగా తొలగిపోతున్నారు! అమరు లింగుచేత మీపై కోపించి అంగదేశాని కనావృష్టి కలిగించారు! ఇక ఈ ఘోరాపత్సమయంలో మా కొకే ఉపాయం స్ఫురిస్తున్నది. ఇది అనుసరించిన యెడల మన దేశాని కీ దుస్సహపీడ తొలగిపోగలదు.

"ఋష్యశృంగమునిపుత్రుడు నివసించినచోట భూదేవత వర్షధారలతో పిలలాడుతున్నది. పాడిపంటలతో కలకలలాడుతున్నది. దేవేంద్రు డీ విధంగా ఆ పుణ్యాత్ముని కొక వరం అనుగ్రహించి ఉన్నాడని వయోవృద్ధు లాచరిస్తున్నారు. కనక రామిక ఆ తపోనిధి నిచ్చటి కేదోవిధంగా రప్పించవలిసినది. ఈ ఆపత్సమయంలో ఇంతకన్న మరి మార్గాంతర మేది కానరాదు."

[illegible] సదుపదేశం శిరసావహించి అంగదేశాధిపతి మొట్టమొదట తాను చేసిన పురోహితాపరాధాని కుచితమయిన ప్రాయశ్చిత్తం నిర్వర్తించుకొన్నాడు. ఆపైన అమాత్యులతో ఆలోచించి మిక్కిలి అందగత్తెలయిన వార సుందరులను కొందరిని తన సన్నిధికి పిలిపించి ఋష్యశృంగముని సెలగయినా సమ్మోహింపజేసి వెంటబెట్టుకొని రావలిసినదని ఆజ్ఞాపించాడు. ఆ ఘనకార్యం నెరవేర్చినయెడల కోట్లకొలదుల ధనం బహూకరించగలనని పలికి వివిధ పాత్రాలతో ప్రోత్సహించాడు.

ఆ వేశ్య లంతట ఒక విశాల నౌకపై వేర్వేరు ఫలపుష్పాలతో పూల తీవలతో విచిత్ర కృత్రిమ నూతనం నిర్మింపజేయించి మధుర భక్ష్యాలతో, సుగంధ ద్రవ్యాలతో వేర్వేరు పంభారాలతో దానిపై ప్రయాణమై విభాండకముని ఆశ్రమాని కొకింత దూరంలో అది నిలిపించి తగిన తరుణంకోసం నిరీక్షించారు. ఒక నా డా ముని ఆశ్రమంలోలేని సమయం పసికట్టి ఆ పణ్యాంగనలలో ఒక వృద్ధ వేశ్య అభినవ యౌవన విలాసంతో విరిపూల చెండువలె మిడిసి పడుతున్న కుమార్తె వైపుచూచి ఋష్యశృంగ కుమారుని హృదయం మదనజ్వాలతో ప్రజ్వలింపజేయ వలిసినదని ప్రోత్సహించింది.

మదమంథర గమనంతో కాలి అందెల ఘలం ఘలలతో ఆ మదవతి అల్ల నల్లన విభాండకతపశ్శాలి ఆశ్రమంలో ప్రవేశించింది. ఆ సుందరి విచిత్ర వేషంతో ఆశ్రమాని కతిథిగా విచ్చేసిన ఎవరో ఋషి కుమారుడని భావించి ఋష్యశృంగు డాశ్చర్యావేశంతో మైమరచి నిలుచున్నాడు. అంతలోనే ఆ పణ్యాంగన జలిబిలి లేక పలుకులతో కుశల ప్రశ్న ప్రారంభించింది:

"మునినందనా! ఆశ్రమంలోని తపోనిధులకు కందరికి క్షేమమేనా? కంద మూల ఫలా లవలీలగా లభిస్తున్నవి గదా! ఎంతో కాలంనుంచి నిన్నవలోకించ వలెనని మిక్కిలి కుతూహలపడి నేడిక్కడికి విచ్చేశాను. నీ వేదాధ్యాయనము, తపోనిష్ఠ నిర్విఘ్నంగా కొనసాగుతున్నవా? యథావిధిగా నీ జనకుని కనుదినం పరిచర్య లాచరిస్తున్నావా?"

ఋష్యశృంగు డామధుర సంభాషణం ఆలకించి సమ్మోహితుడై ఆ మనోహరమూర్తి సాదర ప్రసంగంతో గౌరవించాడు:

"తపస్వి కుమారా! నీ వంటి లావణ్యరాశి నింతకు పూర్వం నే నెన్నడు సందర్శించి ఉండలేదు! ఎచ్చటినుండి ఇచ్చటికి విజయం చేశావు! పాదాభివందనం చేసి గౌరవించదగిన వయోజ్యేష్ఠుడవు నీవే అని భావిస్తున్నాను. ఇక ఈ అర్ఘ్యము, పాద్యము స్వీకరించి నన్నానందింప జేయుదువుగాక! ఆపైన మెత్తని కృష్ణాజినం పరిచిన ఈ దర్భాసనంపై విశ్రమించి కందమూలా లారగించ వలసినదని కోరుతున్నాను."

చెక్కిళ్ళపై చిరునవ్వు లొలికించి ఆ నర్తకి మునికుమారుని కల్లనల్లన స్వకీయ వృత్తాంతం విన్నవించింది:

"ధర్మనిధీ! ఇచ్చటికి మూడు యోజనాల దూరంలో మా పుణ్యాశ్రమం గోచరించగలదు. నీవు నా కభివాదనం చేయరాదు. నేనే నీకభివాదనం చేయవలసి ఉన్నది. అంతేకాదు! నాథాలింగనాలతో ఆదరణ మా ఆశ్రమ మర్యాద. నాతో మైత్రి కంగీకరించి నీవు మా తపోవనికి విజయం చేయవలసినది. నా చనువు చెల్లించగలనని మాట ఇచ్చిన యెడల నీ అర్ఘ్య పాద్యాదు లందుకోగలను."

ఋష్యశృంగు డా విధంగా వాగ్దానం చేసి ఆగణిక నతిథి మర్యాదతో గౌరవించి ఆ లలనామణి తన కందించిన సుగంధ ద్రవ్యాలు, మాణిక్యహారాలు మధుర భక్ష్యాలు, విచిత్ర వసనాలు స్వీకరించి ఆమెవైపెంతో ఆశ్చర్యంతో లిలకించాడు.

ఆ వార వధూమణి ఆపైన ఒక అరుణ కంకుకం పై పై కెగరవేసి మధుర మంజీర స్వనంతో, కర కంకణాల గలగలతో విచిత్ర పాద విన్యాసాలతో నృత్యంచేసి మునికుమారుని హృదయం సమ్మోహింప జేసింది. మనోజ్ఞ సంగీత గోష్ఠితో మైమరపు కలిగించి పులక లుదయింపజేసింది. చిగి కొగిలింతలో సొమ్మసిల్లజేసి చెక్కిళ్ళపై ముద్దుల వాన కురిపించి మోహాల్ది తరంగాలలో ఓలలాడించింది. ఆ విధంగా మునికుమారుని అంతరంగంలో అనురాగ పారవశ్యం కలిగించి అంద సడకలతో నిజనివాసానికి తరలిపోయింది.

ఆ క్షణంనుండి ఆ తపస్వి ఎడతెగని వలపు తపనకు చెలరేగి విపరీత పరధ్యానం కలిగించింది. ఋష్యశృంగు డా అందాల రాశి అందెల రవళి తీరు తలచి తలచి వేడివేడి నిట్టూర్పులతో ఆ శృంగావతి కోసం తదేక ధ్యానంతో నిరీక్షించాడు. ఇక స్నానము, సంధ్యా అగ్నిహోత్ర హోమము మొదలయిన వానిమాటే మరిచి ఆ గణిక చెక్కిళ్ళపై చిరునవ్వుల తళతళలే ధ్యానించాడు.

మరికొంత సేపటికి కరణ్యంలో నుండి సమిధలు, కంద మూలాలు, ఫలాలు సేకరించుకొని తిరిగి వచ్చిన విభాండకముని అగ్నిహోత్రాదుల నిర్వర్తించక దీర్ఘ నిశ్వాసాలతో చింతిస్తున్న కుమారుని ధోరణి గమనించి సాయంకాలమన్న మాటే మరిచి ఏకాగ్రచిత్తంతో నీవెక్కడో ఆలోచిస్తున్నట్లున్నావు. దీని కేమి పేరువు!' అని ప్రశ్నించాడు. ఋష్యశృంగుని కప్పటికొకింత శరీర స్మృతి కలిగింది. ఉస్సురని నిట్టూర్చి ముని తనయుడు జనకుని కా గణిక అపూర్వ దేహ భావల ధోరణి వివరించాడు:

"తండ్రీ! నే డొక విచిత్ర మూర్తి మునితనూజుడు మన ఆశ్రమాని కతిథిగా విచ్చేసి నే నిచ్చిన ఆతిథ్యం స్వీకరించాడు! ఇంతకు పూర్వ మెన్నడు అంతటి మనోహరాకారుడు నాకంట పడలేదు! అగ్ని హోత్ర జ్వాల వలె, సువర్ణ ప్రతిమ వలె దగద్ధగాయ మాన కాంతితో ప్రజ్వలిస్తున్నాడు! పూల మాలికలతో వలువై పుల అపూర్వ పరిసరం విరజిమ్ముతున్న ఆ సుచుచి రాకొరుని జడల తీ రెంతగా వర్ణించినా తనివి తీరదు! పెద్ద పెద్ద తాళి ఫలాల వంటి రూప పిండాలు రెం డాతని రొమ్ముపై ఒండొంటితో ఒరుసుకొని మాటిమాటికి నర్తిస్తాయి! "ఆజీవ చిత్రమొగాని అతని గళసీమలోని జపమాలిక లొకింత చలవలించినంతలోనే ఆశ్రమంలో అంతట చిరు మెరుపు లుదయించాయి. ఒకింతుక వడయాడినంతలోనే నెన్నడును జవజవలాడి కలహంస వాదాల కలకలం వినుదోయిలో నినదించి పులక లుద్భవింపజేసింది. అహా! ఆ బ్రహ్మచారి తీయతీయని పలుకు లిప్పటికి కోకిలాలాపాలై నా శ్రుతిపుటాలలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి!

"ఆ అద్భుత స్వయాపుని నారచీరల మూర్ధనము, వైచిత్రి గమనించి నిలువునా నిర్ఘాంతపడి నిలుచున్నాను. వాని పెను పిరుదులపై ఒక బంగారు పట్టీక తళతళలాడుతున్నది. దాని పైడి చిరుమువ్వల గలగలలాలకించి చిలకల గుంపు లెగిరివచ్చి చెంతలేరుతున్నవి. మన అడవిలో విరిపూల మోహనసనలె ఆ ముని మౌనుని మేని పొరభం నన్నానంద డోలికలో తేలించి మైమరపించింది. పేర్వరు పూలచెండ్లతో ఆటలాడిన తరువాత ఆతడొక ఎర్రనిపండు పైపై కెగరవేసి ఆది నేలపైపడ లేచినంతలోనే ఆరచేతితో ఆదిమిరొట్టి దాని సనుసరించిపోయి విచిత్రగతులతో నృత్యకేళితో విశ్రాంతిచాడు. ఆ సమయంలో పిల్ల తెమ్మెరలలో కదలాడుతున్న పూలతీగవలె ఆతని కమనీయాకృతి నన్నెంతయినా సమ్మోహింపజేసింది.

"తండ్రీ! అటుపిమ్మట జరిగిన వింత నేనెన్నటికి విస్మరించలేను! ఆ అందగాడు నన్నకస్మాత్తుగా బిగికౌగిట ఆదిమిట్టుకొని దొండపండువంటి పెదవితో నాకెక్కిలి నొక్కిపట్టి ఒకవిధమైన మధురధ్వని ఉద్భవింపజేసి ఆశ్చర్యం కలిగించాడు. అటువంటి తీయతీయని సవ్వడి నేనింతకు మునుపెన్నడు ఆలకించలేదు.

"అతడాపైన నేనర్పించిన పవ్వళింపులలోపోగ అందుకొన్నాడు. అంతే గాని కన్నెత్తి వానివైపు చూడలేదు. నాకెన్నెన్నో మధురభక్ష్యాలు తీయ తీయని పానీయాలు అందించి అరగించి ఆస్వాదింపవలిసినదని వేడుకొన్నాడు. నేనాతని ప్రార్థన కాదనలేనిదనిగ్రహించి అవిస్వీకరించినంతలోనే లోలోపల మైకం ప్రారంభమై అపూర్వపారవశ్యం కలిగినది. ఆ తపోనిధి కొనివచ్చిన వింత పూలతోనం గండుతుమ్మెద లొక్కుమ్మడిగా గుమిగూడి జుంజుమ్మని నినదించాయి. మన అడవిపూల కటువంటి సుగంధమే లేదనుచేతనో! నేనాతనితో కలిసిమెలిసి నివసించి తపశ్చర్య కుపక్రమించవలెనని సంకల్పించుకొన్నాను. అంతటి మహాదృష్టం మరి నాకెన్నటికి లభించగలదో కదా!"

ఆ ఆమాయకుని పలుకు లాకర్షించి విభాండకు డెంతో ఆశ్చర్యపడి ఆర్ద్ర వాత్సల్యంతో హిత పుపదేశించాడు:

"నాయనా! ఋష్యశృంగా! మన నియమనిష్ఠ కంతరాయం కలిగిం దవలెనని నిశ్చయించి దుష్టరాక్షసు లనేకు లద్భుత స్వయాపులతో అరణ్యంలో సందర్శిస్తూ ఉంటారు. వారిచ్చిన మధురపానీయాలుగాని, భక్ష్యాలుగాని, వంటకాలుగాని మన మెన్నడు స్వీకరించరాదు! అంతేకాదు! అంతటి అతిలోక సుగంధంతో మైమరపించే పూలజోలికే పోరాదు. ఇక నయినా నీవి విషయమై మిక్కిలి జాగరూకతతో మసులుకోవలిసినది."

విభాండకు డటుపిమ్మట ఆ మాతన మునిపుత్రునికోసం అరణ్యంలో అంతట అన్వేషించాడు. కాని వానిజాడ ఎక్కడ కానరాలేదు. ఆ ముని ఇంకొక మారడవిలో స్వాదుఫలాలకోసం పరిభ్రమిస్తున్న అదను గమనించి ఆ వారకాంత ఆశ్రమంలో ప్రవేశించి బిగి కౌగిలి వలలో ఋష్యశృంగ తపస్విని బంధించి ప్రగాఢవ్యామోహం కలిగించింది. ఆ మునినందను డేక తన తపశ్శక్తి నిలవరించుకోలేక జనకుని విషయమే విస్మరించి వేశ్యాంగన వెంటబడి నా కాశ్రమం చేరుకొన్నాడు. ఆపైన అచిరకాలంలోనే ఋష్యశృంగుడా వేశ్యాంగన వలన్ ప్రయాణమై అంగదేశ రాజధానిలో ప్రవేశించాడు.

రోమపాదుడా మహనీయుని రాక కెంతో ఆనందించి సమస్త సౌకర్యాలతోను మహారాజ భవనంలో విడిది ఏర్పరించవలిసినదని పరిచారకుల కాదేశించాడు. ఋష్యశృంగు తపస్వి అంగదేశంలో అడుగుపెట్టి వంతలోనే నగవతలంలో కారుమబ్బు లలముకొని చల్లచల్లని వానజల్లులతో ధరణీ దేవతి పావనంచేయాయి. నదీనదాలు, సరోవరాలు, ఉప్పొంగి జనానికొక పరూపోల్లాసం కలిగించాయి. ఆప్రకారంగా అంగరాజ్యంలో అనావృష్టి తొలిగిపోయి జనపదాలు, మహానగరాలు పాడిపంటలతో కళకళలాడి వందుకెంతో సంతోషించి రోమపాద మహారాజు తనూజ కాంతాదేవిని ఋష్యశృంగుని కర్పించి దేవేంద్రునివలె సంతోషించాడు. దాన ధర్మ సమారాధనలు, అర్థమాల్య లంకారాలు, ధనరాసులు, బంగారు పల్లకీలు, స్వర్ణ సింహాసనాలు కానుకలుగా సమర్పించి ఋష్యశృంగుని కమందానందం కలిగించాడు.

విభాండకుని కుమారాన్వేషణ

మరిన్ని లక్షలకొలది ధేనువులర్పించి వానికా అంగదేశంలో గొల్లపల్లెలలో సుఖనివాస సౌకర్యా లేర్పరచవలిసినదని ఆమాత్యుల కాజ్ఞాపించాడు. అంతేకాక అనుదినము అనేక ధర్మకార్యా లాచరించి ఆముని కుమారుని హృదయం చూరగొన్నాడు.

ఇక అరణ్యంలో ఆశ్రమానికి మరలివచ్చిన విభాండకముని కుమారుడదృష్టవశాత్తు కానందుకెంతో చింతించి కొంతె తికిలిచి గమనంలో వలువై పుల అన్వేషించాడు. అయినా ప్రయోజనం కలగలేదు. ఆపైన వేర్వేరు దేశాలలో పర్యటనం ప్రారంభించి క్రమక్రమంగా అంగదేశంలో ప్రవేశించాడు.

ఆపైన ఒక గొల్లపల్లెలో గోపాలకుల సత్కారాలందుకొని ఒకనాడక్కడ విశ్రమించాడు. ఆమరునాడు గోపరిపాలకులతో జరిగిన ఇష్టాగోష్ఠిలో 'ఈ ఆలమంద లెవరివి?' అని ప్రశ్నించాడు. అగొల్లలు విభాండకుని కిలువ క్రమమిల్లి "మునీంద్రా! ఇది ఋష్యశృంగ మహామునికి భోగభవనము. మేమిపల్లెలో నివసించి అప్రమత్తులమై ఆయన గోసంపత్తి సదా సంరక్షిస్తున్నాము. ఇటువంటి వేల కొలది గొల్లపల్లెల కామునీశ్వరు డధీశ్వరుడు!" అనిపలికి ఆ మునిగాథ అమూలాగ్రంగా విన్నవించారు. ఆ వృత్తాంతం ఆకర్ణించి విభాండకు డానందాతిశయంతో ఉప్పొంగి త్వరలోనే కుమారుని సందర్శించగలనని ఆనందించాడు.

ఆపైన అదేవిధంగా ఆయా గోనివాసాలలో విశ్రమించి క్రమక్రమంగా అంగరాజ్య రాజధాని చేరుకొన్నాడు. రోమపాదు డామునీశ్వరుని కర్ఘ్య పాద్యాదులందించి గౌరవించి కుమారుని కుశలవార్త తెలియజేసి శాంతా ఋష్యశృంగుల నచ్చటికి పిలిపించి ఆతిథినిధి పాదాభివందనం చేయించాడు. విభాండకు డాపుణ్య దంపతుల నాశీర్వదించి ఆమందా నంద భరితుడై వారిని వెంటబెట్టుకొని స్వకీయాశ్రమానికి మరలిపోయాడు. వసిష్ఠుని కరుంధతివలె, అగస్త్యునికి లోపాముద్రవలె, మాన్యల్యుని కింద్రసేనవలె మహాసాధ్వి శాంతాదేవి పతికెంతో భక్తితో పరిచర్య లాచరించి పతివ్రతామతల్లుల జేజేలందుకొన్నది.

అనిభంగా రోమశు డానతిచ్చిన ఋష్యశృంగ చరిత్ర ఆలకించి పాండవేయు లెంతో ఆనందించి శాకీనదిలో, ఋష్యశృంగ హ్రదంలో స్నాన సంధ్యాదులా చరించి కృతార్థులు మయినామని ఆనందించారు. ఆపైన వారందరు అయిదు వందల తరంగిణు లాకాశాలో మేళవించిన గంగాసాగర సంగమం సందర్శించి అనేక దానధర్మాలా చరించారు.

సశేషం

నిత్యవాడుకకు, పండుగలల్లో ధరించుటకు
అనుకూలమైన ఉడుపులు
"రామ్ ట్రస్సెస్"
అందమైనది-పరిపక్వమైనవి & ఆకర్షణీయమైనవి. శ్రేష్ఠమైన వస్త్రములతో నిపుణులైన దర్జీలచే తయారైనవి. అన్ని రకములలో, అనేక కొలతలలో పిల్లలకు, పెద్దలకు అనువైనవి గలవు.
మీకు సమీపమునగల వస్త్రవ్యాపారులనుండి కొనండి.
— (*) —
ఏజెంట్లు, స్టాకిస్టులు నియమిస్తున్నాము. వరతులకు: రామ్ డ్రసెస్, టుబాకో బజార్; సికింద్రాబాద్‌కు వ్రాయండి.

తోలుబొమ్మలాట

(రవ పేజీ తరువాయి)

ఒక వైపు చొక్కాకు ఎంతవరకు పచ్చరంగువుంటే, రెండవవైపుకూడా సరిగ్గా అలాగే వుంటుంది. ఒక్కవీసమెత్తు తేడాకూడా వుండదు. ఇక ఆభరణములు ధరించినట్లు కనిపించుటకు చర్మముపై రంధ్రములు పొడుస్తారు. ఆ నీడ తెరపై నిజమైన ఆభరణములకు ఎంతమాత్రము తీసిపోదు. ఈ క్రింది ఉ తిమ వాయకుల విగ్రహములను పరిశీలింపుడు.

* * *

రంగులు పచ్చిరంగులు, ముదురు రంగులు ఉపయోగిస్తారు. అందుచేత బొమ్మ తడిస్తే రంగు కరుగుతుంది. తోలుకు ఎండ గగిలితే పడిలిపోయినటు చుట్టుకు పోతుంది. కనుక యీ బొమ్మలకు ఎండ అగ్ని, నీరు ఇవి తగిలితే పాడైపోతాయి జర్మన్ని తినే ఎలుక, పందికొక్కు మొదలైన జంతువుల బారినుండి కూడా జాగ్రత్తగా కాపాడుకోవాలి.

ఒకవేళ బొమ్మవాడకం ఎక్కువైనట్లయితే చిరిగిపోతే తిరిగి కట్టుమిషమీద కుట్టిస్తారు. ఈ బొమ్మలను కాగితాలలోనుకుడిచి, ప్రత్యేకముగా తయారుచేయించిన ఎదురుపెట్టె బుటలలో దాస్తారు.

ఈ బొమ్మలను ఆటగాండ్రు ఒక సంపదగా భావిస్తున్నారు. ఆస్తులతోపాటు వాటిని కూడా పంచుకుంటారు. ఒక్కొక్కప్పుడు వారిలో ఇవే కట్టడము కొనుకలుగా కూడా ఉపయోగపడుతూ వుంటాయి.

సకల కళాసమ్మేళనము

ఈ కళి కేవలము నాటక కళివలె నాట్య, సాహిత్య, సంగీత కళిల సమ్మేళనము మాత్రమే కాదు. నృత్య చిత్ర లేఖనములు కూడా ఇందులో మిళితమై వున్నాయి. ఈ క్రింది విగ్రహములు వాటికి నిదర్శనంతి.

ఈ బొమ్మలాట వారికి సాధారణముగా ఆ బృందము నీతికథలనుబట్టి, ప్రావీణ్యతనుబట్టి ఒకటి రెండు గ్రామములు లేక గాడిదలు వుండేవి. వారు వాటిపై బొమ్మలను తమ సంసారమును, సామానులను వేసుకొని దారి ఖర్చుల నిమిత్తం వేరే లెక్క పెట్టకుండా, ఒక గ్రామంనుంచి మరో గ్రామానికి కాలి నడకను చేయకోనేవారు. మళ్ళీ ఊరు మారవలసినప్పుడే దారికి తగుతున్న జంతువులయొక్క ఉపయోగము. అంతవరకు అవి పూర్తిమీద బ్రతికేవి.

బృంద నాయకుని చేతిలో ఒకవంకర కర్ర వుండేది. ఆ వంకర సామాన్యపు వంకరకాదు. దానిలో ఒక ప్రత్యేకత వుంటుంది దానిని బొమ్మలాట నాయకులు తప్ప మరెవ్వరూ చేబట్టరు. అందుచేత వారి చేతికర్ర వారేమీ మాట్లాడకుండానే ఆ గ్రామపెద్దలకు వారిని పరిచయం చేస్తుంది.

చౌక ప్రదర్శనము

వీరు ప్రదర్శనలను అతిచౌకగా ఇచ్చేవారు. ఎంగుచెలినవగా తమ బృందానికి దారిఖర్చు లిమ్మని అడగటానికి వారేమీ ప్రత్యేకాహ్వానితులు కారు. వారిలో వారు ఏ ప్రదర్శనకో ప్రదర్శనకు కిరాయి పంచుకొనుటకు వారేమీ కిరాయివారిని చేర్చుకోవలసిన అవసరం వుండదు. అంతా ఒకే కుటుంబీకులు. తండ్రి కొడుకులు, కూతుళ్ళు కోడళ్ళు అల్లుళ్ళు మనుమలు, మనుమరాళ్ళు వగైరా.

బొమ్మలాట అధమం ఆరుగురుకంటే తక్కువమందితో ఆడటం కష్టం. అంగులో ఇద్దరైనా ఆడవాండ్రుండాలి.

వచిన పద్దతుల్లో ఎంతమందైనా వుండాల్సివస్తుంది.

కనుక యీ బృందంవారికి ఆరోజు ఆటకి ఏమిచ్చినా గిట్టుబాటే.

తెల్లవార్లూ ప్రదర్శన

పగలు వారు వీధి పెద్దలను కలుసుకోవడం, రద్దు బందిబద్దకొని రామకోటిబద్దగాని, ఊరుపెద్ద ఇంటిముందు కాని పెద్దలు నిర్ణయించినచోట ప్రదర్శనలకు సన్నాహాలు చేసుకోవడం లేదా, ఇంకా సమయం వుంటే క్రొత్త బొమ్మలను తయారుచేసుకోవడం మొదలైన పనులు చేసుకుంటూ పగలల్లా గడిపేవారు. కొన్ని గ్రామాలలో వీధులు ఎక్కువ వున్నా, వూరిలో పార్టీలువున్నా, ఎక్కువ ప్రదర్శనాలు ఇవ్వవలసి వుంటుంది. ప్రదర్శనం రాత్రి భోంజనానంతరం మొదలయ్యేది. తెల్లవార్లూజరిగేది. సూర్యోదయంతో ఆపుజేసేవాళ్లు. అవగా అప్పటికి కథ ముగిసేది.

పబ్లిసిటీ

ఇక స్త్రీలు పగలు క్రుతిపెట్టె మెడలో వేసుకునిగాని, క్రుతిపెట్టె లేకుండాగాని గ్రామంలో ఇంటింటికి వెళ్ళి యాచ్నావృత్తి సెరపి, బియ్యము, బట్టలు, కూరలు, పప్పులు సంపాదించేవారు. ఆ రోజుల్లో ఈ యాచ్నావృత్తి నీచంగా వుండేదికాదు. పైగా ఇందువల్ల ఊళ్లో తోలుబొమ్మలవాళ్ళు వున్నట్లు తెలిసేది. ఫలానా చోట ప్రదర్శనం వున్నట్లు అల్లరికి వెల్లడి అయ్యేది.

బంగారం నిల్వలు

(రవ పేజీ తరువాయి)

అపారం. నిర్దిష్టమైన అంచనాలువేయ్యనప్పటికీ భారత్‌లో 10,000 కోట్ల రూపాయలకు తక్కువ స్వర్ణం లేదని విశ్వసిస్తున్నారు.

"తృతీయ ప్రణాళికకు ఇందులో కొంతి అయినా వినియోగించే మాట రాదేనని తిరుగు ప్రశ్నిస్తూ వుంటారు. అధికారులకు ఈసంగతి తెలియకపోదు. తీరా ఈపనికి ఉపక్రమిస్తే వచ్చే ఎన్నికలలో తమ పని ఉల్లాసదాకావచ్చు నే మో వని ప్రభుత్వ పక్షం వారు భావిస్తూవుండవచ్చు. దేశంలోనే ఇంతసంపద వుండగా పరాయిదేశాను చిచ్చుమెత్తడం మటుకు అంతసమంజసం కాదేమో. బంగారాన్ని ప్రభుత్వపు నిల్వలలో చూపడంవల్ల దాని విలువ తెలుస్తుంది కాని దాచివుంచడంవల్ల ప్రయోజన మేముంది? ఎన్ని తరుగులు బొగుగులు మినహాయింపులు చూచుకొన్నా బంగారాన్ని జాతీయం చెయ్యడంవల్ల 2500 కోట్ల రూపాయల విలువగల బంగారం ప్రభుత్వానికి లభించకలదు. ఇవి దాదాపు 500 కోట్ల డాలర్లతో సమానం. ఇంతటి నిల్వ దేశ ప్రభుత్వ ప్రఖ్యాతిని ఇనుమడించగలదు. మన ప్రతినిధులను సదస్సులకు పంపి రుణం ఋణాలు తెచ్చుకోరాదు. మన నిల్వలుచూసి విదేశాలవారికిక్కువ వడ్డీకి ఋణాలివ్వాలి.

అయితే అందరి బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం మనకక్కేశానికి దారితీయవచ్చు. అయినా ఈ సూచన మంచి చెడ్డలను పరిశీలించేందుకు ప్రత్యేకంగా సాంకేతిక ప్రవీణుల సంఘాన్ని నియమించడం సమంజసం. అయితే స్వాధీనం చేసుకోనే బంగారానికి 2500 కోట్ల రూపాయలు ఎక్కడనుంచి తెచ్చియివ్వాలనే ప్రశ్న ఉదయించవచ్చు. ఇంత డబ్బు తెల్లించాలంటే ఇప్పటికి కరెన్సీని వెంటనే ఒకటిన్నర రెట్లకు పెంచవలసి వుంటుంది. ఈ సమస్య అనుకొన్నంత సులభమైన దేమీ కాదు.

అమెరికా పద్ధతి

అమెరికాలో రిజర్వు బ్యాంకులు ఈ సమస్యను అద్భుతంగా ఎగుర్కొన్నవి. అవి క్రింది చర్యలు తీసుకొన్నవి:

(1) బంగారాన్ని కలుకుపోకుండా స్తంభింపజేయడం (2) బంగారం దాదాపు నివృత్తిని తగు విధంగా సర్దుబాటు చెయ్యడం (3) స్టాటిమార్కెట్‌లలో కార్యక్రమాలనిర్వహణ (4) పబ్లిక్ విభాగానుసరణ (5) బ్యాంకిరేటు, వడ్డీరేట్లు సర్దుబాటు చెయ్యడం (6) అడ్వాన్సులు యివ్వడంవిషయంలో సర్దుబాట్లు చెయ్యడం.

ఈవర కొతిమారు చెప్పినట్లు అమెరికాలో నేడు చెలామణిలో వున్న కరెన్సీ దాదాపు 8100 కోట్ల డాలర్లు. బంగారపు నిల్వలు 400 కోట్లనుంచి 2000 కోట్లకు పెరిగింది. బంగారపు నిల్వలు తగ్గకుండా కాపాడవలసిన అగత్యం తీవ్రరూపం ధరించకపోయినప్పటికీ నిల్వలు కాపాడేందుకు కృషి జరుగుతున్నది.

స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమ నిర్వహణకు, సేబ్రదిపైన ప్రభుత్వం హెచ్చుగా వ్యయపరుస్తున్నది. వీరికే స్వర్ణక్రయానికికూడా మొదట్లోవినియోగించవచ్చు. సువర్ణ మిచ్చినవారికి పరిహారాన్ని మార్కెట్ ధరలబట్టి యివ్వవచ్చు. మొత్తం వెలలో కొంత సగరూపేణా: మిగిలినది ఆదాయపు పన్ను వర్తించని నూటికి నాలుగు వంతుల వడ్డీ వుండే నేమనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల రూపంలో యివ్వవచ్చు.

కమ్యూనిస్టేతర రాజ్యాలలో ఏటా దాదాపు 100 కోట్ల డాలర్ల విలువచేసే బంగారం గనులనుంచి తీస్తున్నారు. అయితే ఇందులో అధికభాగం అమెరికాకే ఎదో ఒకరూపంలో [illegible]

వీలైనంత బంగారాన్ని పోగుచేయాలనే తలంపు భారత్‌లో తీవ్రతర మౌతున్నది. భూగర్భంనుంచికంటే భూమిపొరలనుంచి బంగారం పోగుచేయడం తక్కువ వ్యయంతో తేలికగా జరిగే పని.

("హిందూస్తాన్ స్టాండర్డ్"నుంచి)

సినిమా

జంటనగరాలలో

దీపక్ మహాల్ రాజేశ్వరి	బాలనాగమ్మ (తెలుగు)	
హాగర్ మినర్వా	వచ్చిన కోడలు నచ్చింది	,,
రామాత్ మహాల్	సతీ తులసి	,,
ప్రభాత్ పారడైజ్	నవరంగ్ (హిందీ)	
తాజ్ మహాల్ కృష్ణ అలంకార్	మొహర్	,,
పాలెస్ అజంతా	దిల్ దేకే దేఖో	,,
దిల్షాదీ యాకూత్ మహాల్	చిరాగ్ కహాఁ రోష్‌నీ కహాఁ	,,
జియా సుభాస్	టిప్పుసుల్తాన్	,,
జమ్రూద్ మహాల్	పంతాన్	,,
రాయల్	ఫోటీ బహాదర్	,,
కమల్	భాభి	,,
మనోహర్	తిలాక్	,,
అశోక్	కాగజ్-కె-ఫూల్	,,
లిబర్టీ	జాల్ సాజ్	,,
చిత్రి	పుదయల్	(తమిళం)
ప్లాజా	Compulsion	
డ్రిలాండ్	I Married A Monster From Outer Space	

వివాహం

మద్రాసు, అక్టోబరు 22: ప్రముఖ సంగీతదర్శకులు శ్రీ సుసర్ల దక్షిణామూర్తి తనుకుమార్తె చి॥ సౌ॥ కలాణిని చి॥ ఎస్. పద్మనాభంకు ఇచ్చి అక్టోబరు 10 న మద్రాసులో వివాహం జరిపించారు. సినిమా పరిశ్రమకు చెందిన వారంతా ముహూర్తానికి వచ్చి వధూవరులను దీవించారు. సాయంకాలం, తెలుగు తమిళ చలనచిత్ర పరిశ్రమలకు చెందిన గాయకులు పదిహేనుగురువచ్చి గానసభిలు చేశారు.

సినీతార
ప్రముఖ సినిమా పత్రిక
ఎడిటర్ : వీ. బి. కృష్ణమూర్తి
దీపావళి ప్రత్యేక సంచిక తయారైంది
విడికాపి 20 న॥ పై॥
యీ సంచికలో సినిమా వార్తలు, విమర్శలు, వ్యాఖ్యలు, సమీక్షలు, చిత్రాలు, ఎన్నో వున్నవి. ఏజంట్లు వెంటనే, ఆర్డరివ్వండి. కావలసిన కాపీలకు 25% కమీషను మినహాయించుకొని మనియార్డరు ద్వారా సొమ్ముపంపాలి. వి.పి. పద్ధతిలేదు.
మేనేజరు 'సినీతార'
39, అండర్సన్ వీధి, మద్రాసు-1.

మనసు
క్రమము తప్పినచో
అదే పిచ్చి
* వస్త్రధారణలోను, ఆలవాట్లలోను క్రొత్తదనము
* వెర్రిచూపులు
* విచారము, వరధ్యానము
* మతిమరుపు
* అస్పష్ట తీర్మానాలు
* స్వాధీనము తప్పిపోవుట
* భ్రమ, భయము, విభ్రాంతి
మతిభ్రమకు
ఇవన్నీ చిహ్నములు
ప్రారంభములోనే దీన్ని
హతమార్చండి
స్వయముగా లేక ఉత్తరాలద్వారా సంప్రదించండి
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ
వైద్య శాస్త్రపతి
Navratna kalpa Pharmacy,
Jullundur City (India)

మహాహోడ
కట్టుగుసలవాడచితం
బూస్టి
సీవామహా
వ్యాధులకు
గ్యారంటీచికిత్స
జి.వి.రెడ్డికో రిజిస్టర్డ్
గోరపాలపురం.....తూ.గో.జిల్లా.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. RadhaKrishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5766.